RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 79 ఆదివారం 02 - 11 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలి

- రేవంత్ రెడ్డితో కెనడా హైకమిషనర్, ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ బృందాలు భేటీ
- ఐటీ, ఫార్మా, ఏరోస్పేస్, డిఫెన్స్ అంశాలపై క్రిస్టోఫర్ కూటర్ బృందంతో చర్చ
- తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని కెనడా హైకమిషనర్‌ను కోరిన సీఎం రేవంత్ రెడ్డి
- భాగ్యనగరంలో అమలవుతున్న ఫ్రాన్స్ ప్రాజెక్టులను ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్‌కు వివరించిన సీఎం



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్, ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ బృందాలు వేర్వేరుగా సమావేశమయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి వారిని ఆహ్వానించారు.కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్ బృందంతో జరిగిన సమావేశంలో ఐటీ, ఫార్మా, ఏరో స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో కెనడాతో భాగస్వామ్యంపై చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెనడా హైకమిషనర్‌కు వివరించారు.తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. స్టార్టప్స్, - మిగతా 2 లో

## ఇందిరాగాంధీ ప్రపంచ దేశాలను శాసిస్తే మోదీని ప్రపంచ దేశాలు శాసిస్తున్నాయి

- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి
- రాహుల్ దేశ ప్రధాని కావాలన్న జగ్గారెడ్డి
- నిధులు తేవడంలో కేసీఆర్, జగన్, బాబు విఫలమయ్యారని ఎద్దేవా
- మోదీ పాలనలో ఉద్యోగాలు, ఉపాధి కరువయ్యాయని వ్యాఖ్య




## అవమానించినందు వల్లే పార్టీకి దూరమయ్యా

- ఫోన్ ట్యాపింగ్ విషయంలో సంచలన
- ఆరోపణలు చేసిన కల్వకుంట్ల కవిత
- తన భర్త ఫోన్ ట్యాప్ చేశారన్న కవిత
- ఎవరైనా బావ ఫోన్ ట్యాప్ చేస్తారా అని ప్రశ్న
- అవమానించినందు వల్లే పార్టీకి దూరమయ్యానని వెల్లడి




## తీవ్ర పేదరికానికి చరమగీతం దేశంలోనే తొలి రాష్ట్రంగా కేరళ!

- కేరళలో తీవ్ర పేదరికాన్ని నిర్మూలించినట్టు ప్రభుత్వ ప్రకటన
- అసెంబ్లీలో అధికారికంగా వెల్లడించిన సీఎం పినరయి విజయన్
- ఈ ఘనత సాధించిన దేశంలోనే తొలి రాష్ట్రం తమదేనన్న ప్రభుత్వం
- 2021లో ప్రారంభించిన ప్రత్యేక ప్రాజెక్టు ద్వారా ఈ విజయం
- క్షేత్రస్థాయి సర్వేలతో 64,006 పేద కుటుంబాలను గుర్తించి ఆదుకున్న సర్కార్
- నీతి ఆయోగ్ నివేదిక తర్వాత మిగిలిన పేదలపై దృష్టి సారించినట్టు వెల్లడి




కేరళ రాష్ట్రం ఒక చారిత్రక మైలురాయిని అందుకుంది. రాష్ట్రంలో తీవ్ర పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించినట్టు ముఖ్యమంత్రి పినరయి విజయన్ అధికారికంగా ప్రకటించారు. కేరళ ఆవిర్భావ దినోత్సవమైన నవంబర్ 1న, శనివారం నాడు శాసనసభ వేదికగా ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ ఘనత సాధించిన దేశంలోనే తొలి రాష్ట్రం కేరళ అని ఎల్డీఎఫ్ ప్రభుత్వం స్పష్టం చేసింది. 2021లో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన "తీవ్ర పేదరిక నిర్మూలన ప్రాజెక్టు" విజయవంతం కావడంతో ఈ ఫలితం సాధ్యమైంది. ఈ ప్రాజెక్టు కింద రాష్ట్రవ్యాప్తంగా 64,006 కుటుంబాలను 'అత్యంత నిరుపేద' కుటుంబాలుగా గుర్తించారు. ఆ తర్వాత వారిని పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చేందుకు నాలుగేళ్ల లక్ష్యంతో ప్రత్యేక పథకాలను అమలు చేశారు. ఈ విజయం వెనుక ఉన్న ప్రణాళికను స్థానిక స్వపరిపాలన శాఖ మంత్రి ఎం.బి.రాజేశ్ ఇటీవల వివరించారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం దేశంలోనే అత్యల్ప - మిగతా 2 లో

## కాఫీ ప్యాకెట్లలో రూ.47 కోట్ల విలువైన డ్రగ్స్

- ముంబై ఎయిర్ పోర్టులో మహిళ అరెస్ట్
- ముంబై ఎయిర్‌పోర్ట్‌లో 4.7 కిలోల కొకైన్ పట్టివేత
- కొలంబో నుంచి వచ్చిన మహిళ వద్ద డ్రగ్స్ స్వాధీనం
- కాఫీ ప్యాకెట్లలో అత్యంత చాకచక్యంగా డ్రగ్స్ స్మగ్లింగ్
- మహిళతో పాటు సిండికేట్‌లోని
- మరో నలుగురిని అరెస్ట్ చేసిన డీఆర్ఐ
- డ్రగ్స్ రవాణాకు భారతీయ మహిళలను
- వాడుకుంటున్న అంతర్జాతీయ ముఠాలు




## భారత్‌లో దారుణంగా వాయు కాలుష్యం




- ఒక్క ఏడాదే 17 లక్షల మంది బలి!
- ప్రఖ్యాత లాన్సెట్ జర్నల్ నివేదికలో
- వెల్లడైన సంచలన విషయాలు
- 2010తో పోలిస్తే 38 శాతం పెరిగిన కాలుష్య మరణాలు
- వాతావరణ సంక్షోభమే ఆరోగ్య సంక్షోభం
- అని హెచ్చరించిన డబ్ల్యూహెచ్‌వో
- ఢిల్లీలో 15 శాతం పెరిగిన శ్వాసకోశ సంబంధిత కేసులు
- గత ఐదేళ్లలో ఎన్నడూ లేనంతగా పెరిగిన
- పీఎం 2.5 స్థాయిలు

## తొక్కిసలాట అత్యంత దురదృష్టకరం




- కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటపై పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి
- మృతుల్లో చిన్నారి ఉండటం తీవ్రంగా కలచివేసిందన్న పవన్
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని భరోసా
- మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ
- ఆలయాల వద్ద భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి

## టీమ్ స్పిరిట్‌తో తుపానును ఎదుర్కొన్నాం

- ముఖ్యమంత్రి చంద్రబాబు
- మొంథా తుపానులో ఉత్తమ సేవలు అందించిన వారికి సీఎం అభినందన
- సైక్లోన్ మొంథా ఫైటర్లుగా గౌరవిస్తూ తుపాను సమయంలో విశేష ప్రతిభ కనబరిచిన 137 మందికి సర్టిఫికెట్లు, మెమెంటోలు ప్రదానం
- తుపాన్ నష్టాన్ని తగ్గించగ-లిగిన రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ ప్రజలందరి తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు



మొంథా తుపాన్‌ను టీమ్ స్పిరిట్‌తో సమర్థవంతంగా ఎదుర్కొన్నామని, ఇకపైనా ఇదే స్ఫూర్తి కొనసాగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగానికి పిలుపునిచ్చారు. ప్రతీ సంక్షోభం ఓ అవకాశం అన్న సీఎం ఈసారి తుపాను నష్టాన్ని తగ్గించగలిగామని తెలిపారు. అనుభవాన్ని ముందు విపత్తుల కార్యాచరణ కోసం మాన్యువల్‌గా రూపొందిద్దామని వెల్లడించారు. ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సైక్లోన్ మొంథా ఫైటర్ల అభినందన కార్యక్రమం నిర్వహించారు. మొంథా తుపాను సమయంలో విశేష ప్రతిభ కనబరిచిన 137 మందికి మెమొంటోలు, సర్టిఫికెట్లను సీఎం - మిగతా 2 లో

## కాశీబుగ్గలో తొక్కిసలాట

- కాశీబుగ్గలో ఘోర ప్రమాదం
- ఘటనలో 9 మంది భక్తులు మృతి, 13 మందికి గాయాలు,ముగ్గురి పరిస్థితి విషమం
- మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం
- గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున చికిత్స ఖర్చులు
- ఘటనపై ఉన్నతస్థాయి కమిటీతో విచారణకు ఆదేశం
- భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ



శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో విషాదం చోటు చేసుకుంది. వెంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగింది. ఘటనలో 9 మంది భక్తులు చనిపోయారు. మృతుల్లో 8 మంది మహిళలు, ఒక బాలుడు ఉన్నారు. పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు. వారిని కాశీబుగ్గలోని ఆస్పత్రికి తరలించారు.కాశీబుగ్గ చిన తిరుపతిగా పేరొందిన విజయ వెంకటేశ్వరస్వామి ఆలయానికి ఏకాదశి సందర్భంగా భారీగా భక్తులు వచ్చారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరగడంతో ఏడుగురు భక్తులు చనిపోయారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి చెందారు. తొక్కిసలాటలో 13 మందికి గాయాలు కాగా వారికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. పలాస ఆస్పత్రిలో ఉన్నవారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. కాశీబుగ్గ ఆలయ తొక్కిసలాట ఘటనపై ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఇవాళ ఆలయానికి 15 వేల మంది భక్తులు వచ్చారని అధికారులు తెలిపారు.ప్రతి వారం 1500 నుంచి 2 వేల - మిగతా 2 లో

# సంపాదకీయం

## 'తాత్కాలిక సంధి' కాలం!



ఎట్టకేలకు అమెరికా – చైనాల మధ్య తాత్కాలిక సంధి కుదిరింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లు దక్షిణ కొరియాలోని బూసాన్‌లో గురు వారం చర్చించాక ఇరు దేశాల మధ్యా తాత్కాలిక సంధి కుదిరింది. వాణిజ్య కీచులాట లకు రెండు దేశాలూ ఏడాది పాటు విరామం ప్రకటించాయి. చైనా దిగుమతులపై విధించిన సుంకాల్లో 10 శాతం తగ్గించాలని అమెరికా నిర్ణయించింది. అలాగే అపురూప ఖనిజాల ఎగుమతులపై ఉన్న నిషేధాన్ని ఎత్తేయాలని చైనా నిర్ణయం తీసుకుంది.దాంతోపాటు అమెరికా నుంచి సోయాబీన్స్ కొనుగోళ్లను పునరుద్ధరించటానికి అంగీకరించింది. రెండు దేశాల దోబూచులాట ట్రంప్ ఆగమనంతో మాత్రమే మొదలుకాలేదు. ఆ రెండింటి మధ్యా అంతకుముందే ఉన్న వాణిజ్య ఆధిపత్య పోటీ జో బైడెన్ హయాంలో తీవ్రతరమైంది. దాన్ని ట్రంప్ మరింత ఎగదోశారు. మొన్న ఏప్రిల్‌లో చైనాపై 145 శాతం సుంకాలు విధించారు. ఈ బ్లాక్‌మెయిల్‌కు తలొగ్గబోమనీ, తుదివరకూ పోరాడతామనీ చైనా జవాబిచ్చింది. ఈ పోటీ ఎలాంటి మలుపులు తిరుగుతుందో తెలియక ప్రపంచ దేశాలన్నీ సతమతమయ్యాయి. కానీ తాజా చర్చల వల్ల తాత్కాలికంగానైనా అవి సద్దు మణగటం మంచి పరిణామం. ఈ చర్చలు మరిన్ని చర్చలకు దారితీసి వాణిజ్య సంధికి దారితీయొచ్చన్న ఆశాభావం కూడా అందరిలో వ్యక్తమవుతోంది.ఇద్దరు దేశాధినేతలు కలుసుకున్నప్పుడు చిరునవ్వులు రువ్వుకోవడం, ఎక్కువసేపు కరచాలనాలతో ఫొటోలకు పోజులివ్వటం రివాజే. ట్రంప్, జిన్‌పింగ్‌లిద్దర్నీ అంచనా వేయటం అంత సులభం కూడా కాదు. అందులోనూ ట్రంప్ 24 గంటలు తిరగకుండా మాట మార్చటంలో సిద్ధహస్తుడు. అందువల్ల బూసాన్ సమావేశంపై పెద్దగా ఆశలు పెట్టుకోవాల్సిన అవసరం లేదు. పైగా చర్చల అనంతరం ట్రంప్ ప్రకటించినంతస్పష్టంగా చైనా వైపు నుంచి వివరణ లేదు. 'కీలక ఆర్థిక, వాణిజ్య అంశాలపై అధినేతలు పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు.ఇరు దేశాల మధ్య దృఢమైన పునాది కోసం ట్రంప్‌తో కలిసి పనిచేయటానికి షి సంసిద్ధత చూపారు' అని చైనా ప్రకటన చెబుతోంది. అపురూప ఖనిజాల సంగతేమీ అందులో లేదు. కాకపోతే చైనా వాణిజ్య శాఖ ప్రకటన 'అక్టోబర్ 9 నాటి ఎగుమతుల నియంత్రణలను' తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు తెలి పింది. అందులో అపురూప ఖనిజాలు కూడా ఉన్నాయి. కార్లు, సెమీ కండక్టర్లే కాక సైనిక ప్రయోజనాలకు వినియోగిస్తున్నట్టు తేలినందువల్లే నియంత్రణ విధించామని చైనా లోగడ తెలిపింది.ట్రంప్ తగ్గించామంటున్న సుంకాల విషయంలోనూ తకరారు ఉంది. మాదక ద్రవ్యాల తయారీకి తోడ్పడే ఫెంటానిల్ రసాయనాన్ని చైనా ఎగుమతి చేస్తోందని ఆరో పిస్తూ చైనా సరుకులపై ట్రంప్ 20 శాతం సుంకాలు విధించారు. ఇప్పుడు 10 శాతం తగ్గించటమంటే దాన్ని పూర్తిగా ఉపసంహరించుకోలేదని అర్థం. తాము కూడా సుంకాలు సవరిస్తామని చైనా అంటున్నది. తమ ఎన్విడియా కంపెనీ చిప్‌లను చైనా కొనుగోలు చేయొచ్చని ట్రంప్ అన్నప్పటికీ బ్లాక్‌వెల్ చిప్‌ల విషయం చర్చకు రాలేదంటున్నారు.అంటే ఈ సంధిలోనూ అపరిష్కృత సమస్యలు దాగున్నాయి.రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలూ అగ్రభాగాన ఉన్నాయన్న మాటేగానీ మాంద్యంతో యాతన పడుతున్నాయి. ట్రంప్ సుంకాల యుద్ధంతో సోయాబీన్స్‌ను బ్రెజిల్ నుంచి చైనా కొనుగోలు చేయటం మొదలెట్టింది. దాంతో అమెరికా రైతులు దివాలా స్థితికి చేరారు. అది ట్రంప్‌ను ఊపిరాడకుండా చేస్తోంది. అందుకే జిన్‌పింగ్‌తో చర్చల్లో తైవాన్ సమస్య జోలికి పోలేదు. అటు చైనా 2021 నాటి స్థిరాస్తి మార్కెట్ సంక్షోభం నుంచి బయటపడలేదు.దేశంలో కొనుగోలు శక్తి పడిపోవటంతో సరుకు అమ్ముడు కాక మార్కెట్లు నేలచూపు చూస్తున్నాయి. 2035 నాటికి ఏఐలో అగ్రగామిగా మారి తిరిగి పుంజుకోవాలనుకుంటున్నా అమెరికా నియంత్రణలు అడ్డంకిగా మారాయి. విద్య, నైపు ణ్యాల్లో భారీగా వ్యయం చేయాలనుకుంటున్న చైనా అందుకవసరమైన పెట్టుబడుల కోసం చూస్తోంది. అపురూప ఖనిజాల నియంత్రణ ద్వారా ఇప్పటికైతే అమెరికాను దారికి తెచ్చుకుంది. వచ్చే ఏప్రిల్‌లో బీజింగ్ సందర్శిస్తానని ట్రంప్ అంటున్నారు గనుక ఆ లోగా ఈ 'తాత్కాలిక సంధి' సామరస్యానికి దారి తీస్తుందా లేదా అన్నది చూడాల్సి ఉంది.

## తొక్కిసలాట అత్యంత దురదృష్టకరం

**మొదటిపేజీ తరువాయి** – శ్రీకాకుళం జిల్లా పలాస–కాశీబుగ్గలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. ఏకాదశి పర్వదినం సందర్భంగా చోటుచేసుకున్న ఈ దుర్ఘటనలో 9 మంది భక్తులు మరణించడం అత్యంత దురదృష్టకరమని ఆయన ఆవేదన చెందారు.ఏకాదశి సందర్భంగా స్వామివారి దర్శనానికి వేలాదిగా భక్తులు పోటెత్తడంతో ఈ విషాదం జరిగిందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మృతుల్లో ఒక చిన్నారి కూడా ఉండటం తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పవన్ కల్యాణ్, వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆధ్యాత్మికంగా ప్రాముఖ్యత ఉన్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆలయాల వద్ద భక్తుల రద్దీని నియంత్రించి, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికార యంత్రాంగాన్ని కోరారు.

## తీవ్ర పేదరికానికి చరమగీతం , దేశంలోనే తొలి రాష్ట్రంగా కేరళ!

**మొదటిపేజీ తరువాయి** – పేదరిక రేటు (0.7 శాతం) కేరళలో ఉందని తేలిందని, అయితే ఆ కొద్దిమందిని కూడా ఆదుకోవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన తెలిపారు. ఆహారం, ఆరోగ్యం, నివాసం, జీవనోపాధి వంటి సూచికల ఆధారంగా క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించి అత్యంత నిరుపేదలను గుర్తించినట్టు చెప్పారు.ఈ సర్వేల ద్వారా 64,006 కుటుంబాలకు చెందిన 1,03,099 మందిని గుర్తించి వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని ప్రభుత్వం అందించింది. ఈ కేంద్రీకృత ప్రణాళిక ఫలితంగానే ఇప్పుడు రాష్ట్రంలో తీవ్ర పేదరికం అనేది గతంగా మారిందని ప్రభుత్వం చెబుతోంది.

## తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలి



**మొదటిపేజీ తరువాయి** – ఎడ్యుకేషన్, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్‌లో పెట్టుబడులకు అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ బృందంతో జరిగిన సమావేశంలో, భాగ్యనగరంలో అమలవుతున్న ఫ్రాన్స్ ప్రాజెక్టులపై చర్చించారు. నగరంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి వారిని కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

# కాశీబుగ్గలో తొక్కిసలాట

**మొదటిపేజీ తరువాయి** – మంది భక్తులు దర్శనం కోసం వస్తారని హోంమంత్రి అనిత తెలిపారు. ఆలయం మొదటి అంతస్తులో ఉంటుందని అన్నారు. 20 మెట్లు ఎక్కి పైకి వెళ్లే క్రమంలో రెయిలింగ్ ఊడిపడిందని చెప్పారు. రెయిలింగ్ ఊడిపడటంతో ఒకరిపై ఒకరు పడి తొక్కిసలాట జరిగింది. తొక్కిసలాటలో భక్తులు మృతిచెందడం బాధాకరమని అనిత అన్నారు. తొక్కిసలాట ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించామన్నారు. గాయపడినవారికి ప్రాణాపాయం లేదని తెలుస్తోందని హోంమంత్రి తెలిపారు. ఆలయ నిర్వాహకుడు హరిముకుంద్‌పండాను కలెక్టర్, ఎస్పీ పిలిపించారు. ఆలయంలో హరిముకుంద్‌పండా నుంచి వివరాలు సేకరించారు.

**మృతి చెందిన భక్తుల వివరాలు :** మృతులు టెక్కలి మండలం రామేశ్వరం గ్రామానికి చెందిన ఏదూరి చిన్నమ్మి (50), టెక్కలి మండలం పిక్కసారి గ్రామానికి చెందిన రాపాక విజయ (48), వజ్రపుకొత్తూరు మండలం దుక్కవానిపేటకు చెందిన ఎం.నీలమ్మ (60), మందస మండలం బెల్లుపటియాకు చెందిన డి.రాజేశ్వరి (60), నందిగామ మండలం శివరామపురానికి చెందిన సి.యశోదమ్మ (56), మందస మండలం గుడిభద్రకు చెందిన రూప, కాశీబుగ్గ రోటరీనగర్‌కు చెందిన డొక్కడ అమ్ములు (55), మందసకు చెందిన బోర బృందావతి (60), సోంపేట మండలం బెంకిలి గ్రామానికి చెందిన లోళ్ల నిఖిల్ (12)గా గుర్తించారు.

**క్షతగాత్రుల వివరాలు :** బి.కళ, డి.కాంతమ్మ, సి.కాంతమ్మ, పి.నాగమ్మ, డి.భారతి, పి.సూరమ్మ, పి.గౌరి, ఆర్.రమాలక్ష్మి, జి.చిట్టెమ్మ, ఎస్.వెంకటమ్మ, పి.జయమ్మ, పి.సీతమ్మ, పి.నరసమ్మ, బి.మమత, బి.సరోజినమ్మ గాయపడ్డారు.

**ఘటనపై మోదీ దిగ్భ్రాంతి :** కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని మోదీ తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున పరిహారాన్ని ఈ సందర్భంగా ప్రధాని ప్రకటించారు.

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చంద్రబాబు :** ఈ ఘటనపై సీఎం చంద్రబాబు స్పందించారు. కాశీబుగ్గ తొక్కిసలాట ఘటన కలచివేసిందని, దురదృష్టకర ఘటనలో భక్తుల మరణం అత్యంత విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాలని సూచించారు. తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలచివేసిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తొక్కిసలాటలో తొమ్మిది మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యారు. ఈ విషాదకర ఘటనలో మృతి చెందినవారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు స్పష్టం చేశారు. సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగానికి ప్రభుత్వం దిశానిర్దేశం చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని, ప్రైవేట్ వ్యక్తుల నిర్వహణలో ఉన్న ఈ ఆలయంలో జరిగిన విషాదకర ఘటనపై విచారణ చేపడుతామన్నారు.కార్తీక మాసంలో శైవ క్షేత్రాలతోపాటు, ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, క్యూ లైన్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు. మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఆలయ ప్రాంగణాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అంచనాకు వచ్చినప్పుడు పోలీసు బందోబస్తుతోపాటు, మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని పవన్? కల్యాణ్ సూచించారు.

**దిగ్భ్రాంతి గురైన మంత్రి లోకేశ్ :** కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై మంత్రి లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భక్తులు మృతి చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. క్షతగాత్రులకు ప్రభుత్వం మెరుగైన వైద్య చికిత్స అందిస్తోందని హామీ ఇచ్చారు. అదే విధంగా ఈ ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గౌతు శిరీషతో లోకేశ్ మాట్లాడారు.విచారం వ్యక్తం చేసిన మంత్రులు: కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై పలువురు మంత్రులు విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు ఆలయానికి హుటాహుటిన బయల్దేరారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. ఘటనాస్థలికి అదనపు పోలీసు బలగాలను తరలించామన్నారు. ఘటనాస్థలిలో సహాయక చర్యలను మంత్రులు అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్?లు దగ్గరుండి పర్యవేక్షించారు. కాశీబుగ్గ తొక్కిలాట ఘటనపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్‌లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**ఆలయ విశేషాలు:** గత నాలుగేళ్ల క్రితం ఆలయ నిర్మాణాన్ని వెంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త హరిము కుంద్‌పండా ప్రారంభించారు. కొత్తగా నిర్మించిన ఆలయంలో మే నుంచి దర్శనాలు కొనసాగుతున్నాయి. దాదాపు 12 ఎకరాల సొంత భూమిలో ఈ ఆలయాన్ని హరిముకుంద్‌పండా నిర్మించారు. సుమారు రూ.20 కోట్ల వ్యయంతో ఆలయాన్ని నిర్మించడం విశేషం. వెంకటేశ్వరస్వామి ఆలయానికి ప్రతి శనివారం భారీగా తరలి వస్తుంటారు.

# టీమ్ స్పిరిట్‌తో తుపానును ఎదుర్కొన్నాం

**మొదటిపేజీ తరువాయి** – అందించారు. తుపాన్ నష్టాన్ని తగ్గించగలిగిన రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో అద్భుతంగా పని చేశారని కితాబిచ్చారు. ఈ సైక్లోన్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందరినీ సమన్వయ పరుచుకుంటూ ముందుకెళ్తుందనే దానికి ఫలితంగానే మొంథా తుపాన్ నష్టాన్ని తగ్గించగలిగామని ముఖ్యమంత్రి అన్నారు.తుపానుపై సమాచారాన్ని ముందుగానే ఇచ్చి ప్రజలకు అవగాహన కల్పించాం. పర్చూరు వాగులో కొట్టుకుపోతున్న వ్యక్తిని డ్రోన్ ద్వారా గుర్తించి కాపాడాం. ప్రార్థనా మందిరం చుట్టూ వరద నీరు వస్తే 15 మందిని కాపాడాం. వరద నీటిని తొలగించే పనులు వేగంగా జరిగాయి. సాంకేతికతతో పాటు అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సహకరించారు.రాయలసీమకు కరవు, కోస్తాంధ్రకు తుపాన్లు : రాష్ట్రానికి రెండు సమస్యలు ఉన్నాయన్న సీఎం, ఒకటి రాయలసీమకు కరవు, రెండోది కోస్తాంధ్రకు తుపాన్లని వివరించారు. సమర్ధ నీటి నిర్వహణతో, ప్రాజెక్టుల నిర్మాణంతో రాయలసీమలో కరవు అనేది లేకుండా చేశామన్నారు. మొంథా తుపాన్ ఎదుర్కొనేందుకు ప్రతిభ కనబరిచే అధికారులతో ఒక టీమ్‌ను సిద్ధం చేస్తే, వారంతా అద్భుతంగా పని చేశారని కొనియాడారు. వారికి టెక్నాలజీ సపోర్ట్ ఇచ్చామన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మోడల్స్ ద్వారా తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొన్నామన్నారు. మోనిటరింగ్, అలెర్ట్ మెకానిజం, రెస్క్యూ మెకానిజం, రిహాబిలిటేషన్, నార్మల్సీ ఇలా 5 పాయింట్ ఫార్ములా అనుసరించి నష్టాన్ని తగ్గించామని వెల్లడించారు. అవేర్ 2.0 వ్యవస్థతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి రియల్ టైమ్‌లోనే హెచ్చరికలు పంపించామన్నారు. వర్ష ప్రభావం, గాలులు తీవ్రత ఇలా అన్నింటినీ టెక్నాలజీతో పర్యవేక్షించి ముందస్తు జాగ్రత్తలు, హెచ్చరికలు చేశామని వివరించారు. అతి పెద్ద తుపాన్?ను నుంచి వీలైనంత వరకు ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూశామని ముఖ్యమంత్రి అన్నారు. అంతా కలిసి పనిచేస్తే ఎలాంటి ఫలితాలు వస్తాయో చేసి చూపించామని సీఎం అన్నారు. బాగా పనిచేసిన వారిని గుర్తించి అందరికీ స్ఫూర్తిని చాటాలనే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు కూడా ఈ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని కోరారు.

# కాఫీ ప్యాకెట్లలో రూ.47 కోట్ల విలువైన డ్రగ్స్

**మొదటిపేజీ తరువాయి** – ముంబై విమానాశ్రయంలో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు భారీ డ్రగ్స్ రాకెట్‌ను ఛేదించారు. కొలంబో నుంచి వచ్చిన ఓ మహిళ వద్ద నుంచి సుమారు రూ. 47 కోట్ల విలువైన 4.7 కిలోల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. కాఫీ ప్యాకెట్లలో అత్యంత చాకచక్యంగా దాచి తరలిస్తుండగా అధికారులు పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించి మహిళతో పాటు మొత్తం ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు డీఆర్ఐ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.నిర్దిష్ట సమాచారం మేరకు, కొలంబో నుంచి ముంబై విమానాశ్రయానికి చేరుకున్న మహిళను డీఆర్ఐ అధికారులు అడ్డుకున్నారు. ఆమె లగేజీని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, కాఫీ ప్యాకెట్లలో దాచిన 9 పౌచ్‌లు బయటపడ్డాయి. వాటిని ప్రాథమికంగా పరీక్షించగా, అందులో ఉన్నది కొకైన్ అని నిర్ధారణ అయింది.వెంటనే రంగంలోకి దిగిన అధికారులు, ఈ డ్రగ్స్ తీసుకునేందుకు ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన మరో వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించి, ఈ రాకెట్‌కు ఫైనాన్స్, లాజిస్టిక్స్ సహకారం అందిస్తున్న మరో ముగ్గురిని కూడా అరెస్ట్ చేశారు. నిందితులందరిపై నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టం కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఇటీవల కాలంలో అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాలు భారతీయ మహిళలను కొరియర్లుగా వాడుకుంటున్నాయని, ఆహార పదార్థాలలో డ్రగ్స్ దాచి రవాణా చేస్తూ కొత్త పంథాను ఎంచుకున్నాయని డీఆర్ఐ ఆందోళన వ్యక్తం చేసింది. గత నెలలో ఢిల్లీలో కూడా డీఆర్ఐ భారీ ఆపరేషన్ నిర్వహించి, 26 మంది విదేశీయులను అరెస్ట్ చేసి వారి నుంచి రూ. 108.81 కోట్ల విలువైన హెరాయిన్, కొకైన్, యాంఫెటమైన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు గుర్తుచేశారు. ఈ స్మగ్లింగ్ వెనుక ఉన్న అంతర్జాతీయ నెట్‌వర్క్‌పై లోతైన దర్యాప్తు చేస్తున్నట్లు డీఆర్ఐ వెల్లడించింది.

# భారత్‌లో దారుణంగా వాయు కాలుష్యం




**మొదటిపేజీ తరువాయి** – భారత్‌లో వాయు కాలుష్యం పెను భూతంలా మారుతూ లక్షలాది మంది ప్రాణాలను బలిగొంటోంది. ప్రభుత్వం ఎంతగా కాదన్నా దేశంలో ఇది అత్యంత తీవ్రమైన ప్రజారోగ్య సమస్యగా కొనసాగుతోందని మరోసారి రుజువైంది. 2022లో ఒక్క ఏడాదిలోనే విషపూరిత గాలి కారణంగా 17 లక్షల మందికి పైగా భారతీయులు మరణించారని తాజా అధ్యయనం తేల్చింది. 2010తో పోలిస్తే ఈ మరణాల సంఖ్య ఏకంగా 38 శాతం అధికం కావడం ఆందోళన కలిగిస్తోంది.ప్రఖ్యాత "లాన్సెట్ కౌంట్‌డౌన్ ఆన్ హెల్త్ అండ్ క్లైమేట్ చేంజ్" నివేదిక ఈ చేదు నిజాలను వెలుగులోకి తెచ్చింది. 71 విద్యాసంస్థలు, ఐక్యరాజ్యసమితి ఏజెన్సీలకు చెందిన 128 మంది నిపుణులు ఈ నివేదికను రూపొందించారు. శిలాజ ఇంధనాలపై మితిమీరి ఆధారపడటం, వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో విఫలమవడం ప్రజల ఆరోగ్యంపై ఎలాంటి తీవ్ర ప్రభావం చూపుతోందో ఇది స్పష్టం చేసింది.ఈ నివేదికపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జెరెమీ ఫర్రార్ మాట్లాడుతూ, "వాతావరణ సంక్షోభం అంటే ఆరోగ్య సంక్షోభమే. పెరుగుతున్న ప్రతి డిగ్రీ ఉష్ణోగ్రత ప్రజల ప్రాణాలను, జీవనోపాధిని బలిగొంటోంది. ప్రభుత్వాల నిర్లక్ష్యం ప్రజలను చంపుతోంది. అయితే, వాతావరణ మార్పులపై సరైన చర్యలు తీసుకుంటే అదే మనకు గొప్ప ఆరోగ్య అవకాశం. స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన ఆహారం, పటిష్టమైన ఆరోగ్య వ్యవస్థలు లక్షలాది మంది ప్రాణాలను కాపాడగలవు" అని వివరించారు.నివేదిక ప్రకారం, 2001–2023 మధ్య కాలంలో భారత్ సుమారు 23.3 లక్షల హెక్టార్ల అటవీ భూమిని కోల్పోయింది. కేవలం 2023లోనే 1.43 లక్షల హెక్టార్ల అడవులు కనుమరుగయ్యాయి. గడిచిన పదేళ్లలో పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం 3.6 శాతం మేర తగ్గింది. ఈ నివేదిక వెలువడిన సమయానికే దేశ రాజధాని ఢిల్లీ–ఎన్‌సీఆర్‌లో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరింది. దీని కారణంగా శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో ఆసుపత్రులకు వచ్చేవారి సంఖ్య 15 శాతం పెరిగినట్లు నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గొంతులో మంట, అలసట, తలనొప్పి వంటి లక్షణాలు వారిని వేధిస్తున్నాయి.అపోలో ఆసుపత్రికి చెందిన పల్మనాలజీ నిపుణుడు డాక్టర్ రాజేశ్ చావ్లా మాట్లాడుతూ "గాలిలోని ప్రమాదకర కాలుష్య కారకాలు క్యాన్సర్, గుండె పనితీరు మందగించడం వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. ఈ నెలల్లో రోగుల సంఖ్య 15 శాతం పెరిగింది. వారు కోలుకోవడానికి కూడా ఎక్కువ సమయం పడుతోంది" అని తెలిపారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం గత వారంలో ఢిల్లీలో పీఎం 2.5 కణాల సాంద్రత క్యూబిక్ మీటర్‌కు 488 మైక్రోగ్రాములకు చేరింది. ఇది గత ఐదేళ్లలో అత్యధికం కావడం గమనార్హం.

## ఇందిరాగాంధీ ప్రపంచ దేశాలను శాసిస్తే, మోదీని ప్రపంచ దేశాలు శాసిస్తున్నాయి




**మొదటిపేజీ తరువాయి** – దేశ ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు ఇందిరాగాంధీ ప్రపంచ దేశాలను శాసిస్తే, నేడు ప్రధాని మోదీని ప్రపంచ దేశాలు శాసిస్తున్నాయని ఆయన విమర్శించారు.తెలంగాణలో 14, ఆంధ్రప్రదేశ్‌లో 20 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని జగ్గారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ ప్రధాని అయితే తెలంగాణ అభివృద్ధి చెందడంతో పాటు, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్యాకేజీ, విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్య పరిష్కారం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అవుతాయని హామీ ఇచ్చారు. రెండు రాష్ట్రాల ప్రజలు ఈ విషయంపై ఇప్పటి నుంచే ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.తెలంగాణలో పదేళ్లు కేసీఆర్... ఏపీలో జగన్, చంద్రబాబు ముఖ్యమంత్రులుగా ఉండి కేంద్రంలోని బీజేపీకి మద్దతు ఇచ్చినా, రాష్ట్రాలకు నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యారని జగ్గారెడ్డి ఆరోపించారు. రాజీవ్ గాంధీ చేపట్టిన సంస్కరణల వల్లే దేశంలో ఐటీ, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, నేడు కోట్లాది మందికి ఉపాధి లభిస్తోందని గుర్తు చేశారు. యూపీఏ హయాంలో తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం గ్రామాల్లో పేదలకు అండగా నిలిచిందన్నారు.గత పదేళ్ల బీజేపీ పాలనలో మహిళలకు ఉపాధి, యువతకు ఉద్యోగాలు దొరకలేదని జగ్గారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. విదేశాల్లోని నల్లధనం తెచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తానని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చిన ప్రధాని మోదీని ప్రజలు ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. కేసీఆర్, జగన్, చంద్రబాబు ముగ్గురూ మోదీ నీడలోనే పాలన సాగించారని విమర్శించారు. దేశవ్యాప్తంగా 300 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని ప్రజలను కోరారు. మాట ఇస్తే నిలబెట్టుకునే వ్యక్తి రాహుల్ గాంధీ అని, ఆయన కుటుంబం అలాంటిదేనని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# అవమానించినందు వల్లే పార్టీకి దూరమయ్యా



**మొదటిపేజీ తరువాయి** – బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తన భర్త ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని ఆమె ఆరోపించారు. సొంత బావ ఫోన్‌ను కూడా ట్యాప్ చేస్తారా అని ఆమె ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన వార్తలు వినగానే తనకు ఏదోలా అనిపించేదని ఆమె అన్నారు.'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా కరీంనగర్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్‌లో తాను ఎన్నో అవమానాలకు గురయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. అన్యాయం జరిగితే భరిస్తాను... కానీ అవమానాన్ని మాత్రం సహించబోనని అన్నారు. ఆత్మగౌరవం కోసమే తాను పార్టీతో విభేదించానని ఆమె పేర్కొన్నారు.బీఆర్ఎస్ పార్టీలో చాలామంది అసంతృప్తితో ఉన్నారని కవిత అన్నారు. తాను పార్టీ నుంచి బయటకు వచ్చాక వారు తనకు టచ్‌లోకి వచ్చారని ఆమె వెల్లడించారు. 'జనం బాట'లో పాత బీఆర్ఎస్ కేడర్ తనతో మాట్లాడుతోందని చెప్పారు. తెలంగాణలో రాజకీయ శూన్యత ఉందని కవిత అభిప్రాయపడ్డారు.

# పండంటి నిండు ప్రాణాన్ని కాపాడిన 108 అంబులెన్సు సిబ్బంది.



**తెలంగాణ సేన నవంబర్ 01 ( బాసర ప్రతినిధి):** నిజామాబాదు జిల్లా :-నవీపేట లో అంబులెన్సు వేరే చోటకి వెళ్లడంతో బాసర అంబులెన్సు కు సమాచారం అందించిన 108 అధికారులు.నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం నందిపేట కు చెందిన రూపకు పురిటి నొప్పులు రావడం తో 108 అంబులెన్సు లో నిజామాబాద్ ఆసుపత్రి కి తరలించే క్రమం లో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన రూప.బిడ్డకు శ్వాస ఆడకపోవడం తో వెంటనే స్పందించి అంబులెన్సు లోనే %జ్రూ=% చేసి ప్రాణాలు కాపాడిన %జుమీ% నవీన్. పైలట్ నవీన్.నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి చికిత్స అందించిన వైనం. E M పెద్దకపు నవీన్, పైలట్ నవీన్ లకు కృతజ్ఞతలు తెలిపిన రూప కుటుంబం సభ్యులు

# గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి - వొడితల ప్రణవ్.

- పాడి పంటలతో గ్రామంలో విరసిల్లాలి..

బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న వొడితల ప్రణవ్.





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి నవంబర్ 01**: కమలాపూర్ మండలం బోజునూరు పల్లె గ్రామంలో శ్రీ అభ్యయాజనేయస్వామి సాహిత గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవము భూలక్ష్మి,మహలక్ష్మి,బొడ్రాయి,సహిత పోచమ్మ తల్లుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు.అనంతరం గ్రామంలోని శ్రీ అభ్యయాజనేయస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఊరిని కంటికి రెప్పలా కాపాడుకునే గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమపూజలో పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందని,గ్రామంలోని ప్రజలందరూ పండగకు రావడం వలన గ్రామమంతా సందడిగా ఉందని అన్నారు.శ్రమ తీసుకుని ఇంతటి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు.ప్రతిష్ఠ మహోత్సవానికి తనవంతు సహకారాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కాంగ్రెస్ నాయకులు, కమలాపూర్ మండల నాయకులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మైనంపల్లి రోహిత్ జన్మదినం సందర్భంగా గజ్వేల్ లో అన్నదాన కార్యక్రమం



**తెలంగాణసేన :** మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ జన్మదినం సందర్భంగా శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద టి పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి,ఉప్పల ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి సామ ప్రశాంతి,గజ్వేల్ పట్టణ మహిళా అధ్యక్షురాలు శోభ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మైనంపల్లి హన్మంతరావు కుమారుడు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నిత్యం ప్రజలకు అండగా ఉంటూ ప్రజా నాయకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న మైనంపల్లి రోహిత్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తు లో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి,నాగరాజు నేత, నాయిని తిరుపతి,నాయకం శ్రీనివాస్,భాస్కర్, సయ్యద్ బాబా, రాజాగౌడ్ ,రాము తదితరులు పాల్గొన్నారు

# రహ్మత్‌నగర్‌లో డివిజన్లో ఇంటింటి ప్రచారంలో యస్,రాజేందర్ రెడ్డి

కెసిఆర్ రావాలంటే.. 11 వ తారీకు నాడు మీ ఓటు రేవంత్ రెడ్డి చెవ్వు గుయ్యిమనాలి.



**తెలంగాణ సేన న్యూస్ :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని 150వ బూత్ సంజయ్‌నగర్‌లో జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది.బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కి మద్దతుగా గౌరవ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ యస్. రాజేందర్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాజేందర్ రెడ్డి, "సునీతమ్మ గెలిస్తేనే అభివృద్ధి కొనసాగుతుంది, అందరూ కారు గుర్తుకే ఓటు వేయండి" అని పిలుపునిచ్చారు.అదే సమయంలో డూప్లికేట్ ఓటింగ్ మిషన్ విధానాన్ని ప్రజలకు వివరిస్తూ ు "సునీతమ్మకు ఓటేయాలంటే మూడో నెంబర్‌ను నొక్కండి" అని చూపిస్తూ ప్రాక్టీస్ చేయించారు. జై తెలంగాణ జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు.ప్రజలు ఆ నినాదాన్ని హర్షధ్వనులతో పలికారు. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, "మళ్లీ కేసీఆర్ రావాలంటే%ౌ% రేవంత్ రెడ్డి చెవ్వు గుయ్యి మనాలి!" అని ఉత్సాహంగా చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రసాద్, అమృతరావ్, ఎర్రోళ్ల నవీన్ కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

ప్రగతిశీల యువజన సంఘం సర్వే

చిన్నారి విద్యార్థులకు పుట్టినిల్లు అంగన్వాడి కేంద్రాలు




**పోచంపల్లి, తెలంగాణ సేన న్యూస్:** పౌష్టికరమైన ఆహారం అందించాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కోశాధికారి పగడాల శివ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భూధాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో భావన రుషిపేట కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో సర్వే సందర్భంగా శివ మాట్లాడుతూ చిన్నారి విద్యార్థులకు, గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యకరమైన భోజనం పప్పు దినుసులు ,పాలు,గుడ్డు, బాలామృతం, డ్రింకింగ్ వాటర్ అనేక సదుపాయాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. అంగన్వాడి టీచర్లు అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్నప్పటికీ చాలి చాలని వేతనాలు ఇవ్వడంతో వారి కుటుంబం పోషణ గడవడం భారంగా మారిపోయింది అని అన్నారు.అంగన్వాడి కేంద్రాలలో చిన్నారి విద్యార్థులకు కుర్చీలు లేక ఫ్యాన్లు లైట్స్ సౌకర్యాలు లేకపోవడం వల్ల చిన్నారి విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి టీచర్లకు నెలల కొద్దిగా జీతాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి మండల నాయకులు పోతగల నరసింహ ,గోరుగంటి ముత్యాలు,అంగన్వాడి టీచర్ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఏ రౌడీలకు భయపడాల్సిన పనిలేదు

# రోడ్ షో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు..

-: జూబ్లీహిల్స్ ప్రజలే మా బలం- కారు గుర్తుకు ఓటెయ్యాలని ప్రజలను ఉద్దేశించిన కేటీఆర్.



**తెలంగాణ సేన న్యూస్** : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా రహమత్‌నగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భారీ రోడ్‌షో నిర్వహించారు. ప్రజల నుండి విశేషమైన స్పందన లభించింది.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ "గత ఎన్నికల్లో గోపీనాథ్ కి ఈ డివిజన్ నుంచే 6 వేల మెజార్టీ వచ్చింది. ఈసారి ఆ మెజార్టీని 12 వేలకు పెంచుతామనే నమ్మకం ఉంది. హైదరాబాద్‌లో ఒక్క సీటు కూడా కాంగ్రెస్ గెలవలేదు. ఈ డివిజన్‌లో కోట్ల విలువైన భూమిని గోపినాథ్ కాపాడారు. నీటి సమస్యను కూడా పరిష్కరించారు. ఇప్పుడు ఆయన భార్య సునీతమ్మ, భర్తను గుర్తు చేసుకొని ఏడుస్తే, దాన్ని కూడా డ్రామా అంటున్నారు. ఏడుపును కూడా రాజకీయంగా చూసే పార్టీ కాంగ్రెస్," అని విమర్శించారు.కేటీఆర్ మరోసారి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు."రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ ఒక్క మంచిపనైనా చేసింది? మహిళలకు, వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామన్నారు ు ఇవ్వలేదు. యువతులకు స్కూటీ, రూ.2500 ఇస్తామన్నారు ు అమలు కాలేదు. కేసీఆర్ కిట్ లేదు, రంజాన్ తోఫా లేదు, క్రిస్మస్ గిఫ్ట్ లేదు, తులం బంగారం లేదు ు అన్నీ రద్దు చేశారు. నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు ు ఇవ్వలేదు. మైనార్టీలకు ఇచ్చిన హామీలు అమలు కాలేదు," అన్నారు."రేవంత్ రెడ్డి ప్రజలను బెదిరిస్తున్నారు. కానీ చైతన్యవంతమైన తెలంగాణ ప్రజలు నియంతలకి ఎప్పుడూ బుద్ధి చెబుతారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు డిపాజిట్ కూడా రాకుండా ఓడిస్తే, 500 రోజుల్లో మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారు," అని కేటీఆర్ అన్నారు.అతను ప్రజలకు పిలుపునిస్తూ "ఈ నెల 11న కారు గుర్తుకు ఓటేయండి. ప్రజలెవరికైనా ఇబ్బంది వస్తే తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్ ఉంది ు మేం వచ్చి సంగతిని తేలుస్తాం. ఇప్పుడే వచ్చిన సర్వేలో మన గెలుపు భారీగా ఉంటుందని తేలింది. జూబ్లీహిల్స్‌లో 4 లక్షల మంది ఓటేస్తే, 4 కోట్ల మందికి మేలు జరుగుతుంది. కాంగ్రెస్‌కు మోకా ఇస్తే వాళ్లు మళ్లీ ధోకా ఇస్తారు," అని అన్నారు.రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సూటిగా దాడి చేస్తూ "రేవంత్ రెడ్డికి కాంగ్రెస్‌తో ఉన్నది ఫేక్ బంధం, బీజేపీతో ఉన్నది పేగు బంధం. పిల్లను ఇచ్చిన మామనూ తిట్టిన వ్యక్తి రేవంత్ రెడ్డి. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చేస్తున్నారు. రియల్ ఎస్టేట్‌ను నాశనం చేస్తున్నారు. ప్రజలు బుల్డోజర్ భయంతో జీవిస్తున్నారు," అని అన్నారు.చివరగా కేటీఆర్ ఆకర్షణీయంగా పిలుపునిస్తూ-: "పైనుంచి మూడో నెంబరు కారు గుర్తు.తీన్ నెంబర్ కారు మిగితావి బేకార్! మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించి ఒక్క ఛాన్స్ ఇవ్వండి," అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పత్తి కొనుగోలు కేంద్రాల్లో పరిష్కారమైన 'సరిహద్దు' సమస్య

బాలానగర్ రైతుల కోసం అనిరుధ్ రెడ్డి చేసిన కృషి

సరిహద్దు జిల్లాలను మ్యాపింగ్ చేసిన సీసీఐ అధికారులు

ఎమ్మెల్యే కృషితో రాష్ట్రవ్యాప్తంగా పరిష్కారమైన సమస్య

వేలాది మంది పత్తి రైతులకు లభించిన ఊరట

అనిరుధ్ రెడ్డికి కృతజ్ఞతలు చెప్తున్న పత్తి రైతులు



**తెలంగాణ సేన న్యూస్ జడ్చర్ల:** ఏ నియోజకవర్గానికి చెందిన పత్తి రైతులు ఆ నియోజకవర్గంలోనే తాము పండించిన పత్తిని అమ్ముకోవాలన్న సరిహద్దు సమస్యతో సతమతమౌతున్న పత్తి రైతుల సమస్య జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చొరవతో పరిష్కారమైయింది. అనిరుధ్ రెడ్డి తన సొంత నియోజకవర్గంలోని రైతుల సమస్య పరిష్కారానికి చేసిన కృషి కారణంగా ఒక్క జడ్చర్ల నియోజకవర్గంలోని పత్తి రైతులే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఇదే సమస్యను ఎదుర్కొంటున్న వేలాది మంది పత్తి రైతులకు కూడా ఊరట లభించింది. ఈ ఉదంతం వివరాల్లోకి వెళ్తే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే పత్తి కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకూ ఆయా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని రైతులు మాత్రమే పత్తి పంటను అమ్ముకొనే అవకాశం ఉండేది. ఈ కారణంగా ఒక నియోజకవర్గం పరిధిలో ఉండే కొనుగోలు కేంద్రంలో మరో నియోజకవర్గానికి చెందిన రైతులు పత్తిని అమ్ముకొనే అవకాశం ఉండేది కాదు. జిల్లాలు, నియోజకవర్గాలు వేరైనప్పటికీ భౌగోళికంగా సమీపాన ఉన్న ప్రాంతాలైనా రైతులు అక్కడికి వెళ్లి పత్తిని అమ్ముకొనే వీలు లేకపోవడంతో దూరాభారమైనప్పటికీ పత్తి రైతులు తమ నియోజకవర్గం పరిధిలోని పత్తి కొనుగోలు కేంద్రానికే వెళ్లి విక్రయించేవారు. ఉదాహరణకు చెప్పాలంటే బాలానగర్ ప్రాంతం రంగారెడ్డి జిల్లాలోని షాద్ నగర్ నియోజకవర్గానికి కేవలం 5 కి.మీల దూరంలోనే ఉండగా, జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన బాలానగర్ రైతులు తెచ్చిన పత్తిని షాద్ నగర్ లో కొనుగోలు చేసేవారు కాదు. దీంతో తప్పనిసరి పరిస్తితుల్లో ఆ రైతులు దాదాపు 30 కి.మీ.ల దూరంలోని జడ్చర్ల కొనుగోలు కేంద్రానికి వెళ్లి పత్తిని విక్రయించేవారు. దీనివల్ల రవాణా ఖర్చులు పెరగడంతో పాటుగా రైతులు వ్యయప్రయాసలు పడేవారు. ఈ విషయం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి దృష్టికి రావడంతో ఆయన అక్టోబర్ 28న రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి నేరుగా ముంబైకి వెళ్లి అక్కడి సీసీఐ కార్యాలయంలో సీసీఐ ఛైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ లలిత్ కుమార్ గుప్తాను కలిసి ఈ సమస్యను గురించి వివరించడం, ఈ విషయంగా సానుకూలంగా స్పందించిన గుప్తా బాలానగర్ రైతులు షాద్ నగర్ లో కూడా తమ పత్తిని అమ్ముకొనేందుకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ నేపథ్యంలోనే డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ మార్కెటింగ్ వారి ఆధ్వర్యంలో పొరుగున ఉన్న జిల్లాలకు సంబంధించిన మ్యాపింగ్ కార్యక్రమాన్ని పూర్తి చేసామని సీసీఐ అధికారులు శనివారం మొయిల్ ద్వారా సమాచారం పంపారు. జిల్లాల మ్యాపింగ్ తో పత్తి రైతులు తమ సొంత నియోజకవర్గాల్లోని కేంద్రాల్లోనే కాకుండా భౌగోళికంగా సమీపంలో ఉన్న ప్రాంతాల్లో కూడా పత్తి ని అమ్ముకొనేందుకు అవకాశం ఏర్పడింది. దీంతో పత్తి కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకూ ఉన్న సరిహద్దు సమస్య సమసిపోయింది. రైతులకు వ్యయప్రయాసలు, రవాణా ఖర్చులు కూడా తగ్గిపోనున్నాయి. కాగా తన సొంత నియోజకవర్గం జడ్చర్ల లోని రైతుల కోసం అనిరుధ్ రెడ్డి చేసిన ప్రయత్నం రాష్ట్రంలో ఇలాంటి సరిహద్దు సమస్యను ఎదుర్కొంటున్న రైతులందరి సమస్యనూ తీర్చింది. తన కృషి కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పత్తి రైతులకు మేలు జరగడం పట్ల అనిరుధ్ రెడ్డి ఆనందం వ్యక్తం చేసారు. ఈ సమస్యనే పరిష్కరించడంలో తనకు సహకరించిన సీసీఐ సీఎండీ లలిత్ కుమార్ గుప్తా, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ రాయల్ గార్డెన్ లో కిషన్ రెడ్డి ఫైర్

- "79 ఏళ్లుగా ఒకే పార్టీలను నమ్మి మోసపోయారు"

- దోచిన పార్టీలకు ఈసారి బుద్ధి చెప్పాలి. అని బిజెపి ఎంపీ కిషన్ రెడ్డి అన్నారు.



**తెలంగాణ సేన న్యూస్ :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా కార్యకర్తల సమావేశంలో బీజేపీ ఎంపీ జి. కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు.స్వాతంత్ర్యం వచ్చిన 79 ఏళ్లుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలే ఇక్కడ గెలుస్తున్నాయి, కానీ ప్రజల జీవితాల్లో మార్పు రాలేదని ఆయన అన్నారు."కేసీఆర్ పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నాడు, రేవంత్ రెండు ఏళ్లు అయ్యింది ు కానీ ఒక్కరికి కూడా డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇవ్వలేదు. మహిళలకు 2,500 రూపాయలు, తులం బంగారం, స్కూటీలు, నిరుద్యోగ భృతి అన్నీ వాగ్దానాలే - ఒక్కటీ నెరవేరలేదు" అని కిషన్ రెడ్డి మండిపడ్డారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు "దొంగల పార్టీలు, కుటుంబ పాలన పార్టీలు" అని విమర్శిస్తూ,తెలంగాణ ను కష్టపడి మనం తెచ్చుకున్నాం ు కానీ దాన్ని కెసీఆర్ కుటుంబం పాలించింది.రేవంత్ కూడా అదే దారిలో నడుస్తున్నాడు.ఇలాంటి పార్టీలను నిలదీయాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది" అని ఆయన పిలుపునిచ్చారు.కిషన్ రెడ్డి మరోసారి ప్రజలకు పిలుపునిస్తూ ,జూబ్లీహిల్స్ ప్రజలు ఈసారి బీజేపీకి ఓటు వేస్తేనే నిజమైన మార్పు వస్తుంది.దగా, దోపిడీ, మోసం చేసిన పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఇది" అని అన్నారు.

# అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలి.

టీఎస్ యు టి ఎఫ్ మిడ్జిల్ శాఖ డిమాండ్



**తెలంగాణ సేన న్యూస్ మిడ్జిల్:** మహబూబ్ నగర్ జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుండి వెలువడుతున్న అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, దీర్ఘ కాలికంగా B.Ed కళాశాలకు, డైట్ కళాశాలకు మరియు మెడికల్ గ్రౌండ్స్ పేరుతో జిల్లావ్యాప్తంగా అక్రమ డిప్యూటేషన్ల బదిలీలకు పాల్పడడం సరైన చర్య కాదని, మంగళవారం నాడు DEO ఉత్తర్వులు RC/B%2/4556/2025 ద్వారా 5 మందికి డిప్యూటేషన్లతో పాటు మరికొంత మందికి డిప్యూటేషన్ల ఉత్తర్వులు ఇచ్చారు.దగతంలోనే %దీ.జుు% మరియు డైట్ కళాశాలలకు మరికొంతమందికి డిప్యూటేషన్లను ఇచ్చారు. మౌఖిక ఆదేశాలతో మరికొంతమంది డిప్యూటేషన్లలో పనిచేస్తున్నారు. వర్క్ అడ్జస్మెంట్ లో కూడా విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా కాకుండా ఉపాధ్యాయుల స్వార్థం కోసం, వారికి అనుకూలమైన ప్లేసులకు వర్క్ అడ్జస్మెంట్ చేశారు. మానవతావాద హృదయంతో తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉన్నటువంటి ఉపాధ్యాయులకు మేలు చేయాల్సింది పోయి, ఆ ముసుగులో అక్రమార్కులకు డిప్యూటేషన్ బదిలీలను ఇస్తున్నారని వీటిని వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిచో అక్రమ చర్యలపై ఆందోళన చేపడుతామని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మిడ్జిల్ మండల అధ్యక్షులు . వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి . రమేష్ , జిల్లా ఉపాధ్యక్షులు నర్సిములు శనివారం నాడు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్న కౌశిక్ రెడ్డి..ప్రణవ్..

- అభివృద్ధే పరమావధిగా కాంగ్రెస్,బోగస్ మాటలతో బీఆర్ఎస్ ప్రచారం.

- జూబ్లీహిల్స్ వేదికగా హుజూరాబాద్ నియోజవర్గ పరువు తీస్తున్న కౌశిక్ రెడ్డి.

- కౌశిక్ రెడ్డి రీల్స్ చేయడం ఆపి,రియల్ లోకి రావాలని ప్రణవ్ హితవు..





**తెలంగాణ సేన** హుజురాబాద్ ప్రతినిధి నవంబర్ 01బీజూబ్లీహిల్స్ ఎన్నికల్లో కౌశిక్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా హుజూరాబాద్ నియోజవర్గ పరువు తీస్తున్నాడని,జూబ్లీహిల్స్ లో దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాడని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ సంబంధించిన వ్యక్తులతో చిట్ చాట్ కార్యక్రమం పెట్టి,లేని వ్యక్తులను జూబ్లీహిల్స్ లో ఉన్నట్టుగా బోగస్ ప్రచారాలు చేస్తున్నాడని,ప్రచారం చేయాలి కానీ మరి రాజకీయాల్లో ఇంత దిగజారుడు రాజకీయం పనికిరాదని,జూబ్లీహిల్స్ లో యువత నవీన్ యాదవ్ కు మద్దతు ప్రకటిస్తూ ఆయన సోషల్ మీడియానే చెప్తుందని ఇది చూసైన కౌశిక్ రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలని అన్నారు.హుజురాబాద్ వేదికగా చస్తా అని బ్లాక్ మెయిల్ రాజకీయాలు జూబ్లీహిల్స్ లో పని చేయవు అని,కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ ను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 14 మందికి జైలు శిక్షలు జరిమానా,57 మందికి జరిమానాలు

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు, తస్మాత్ జాగ్రత్త

### వేములవాడ పట్టణ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్

**వేములవాడ, నవంబర్ 1 (తెలంగాణ సేన) :** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 71మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 14 మంది మందు బాబులకు జైలు శిక్షలు, జరిమానాలు,57 మందికి జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి గారు తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

**జైలు శిక్ష, జారిన పడిన వారి వివరాలు**

10 మందికి రెండు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రెండు వేల రూపాయలు జరిమానా

ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష,2500 రూపాయల జరిమాన



ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రెండు వేల రూపాయల జరిమన

49 మందికి ఒక్కొక్కరికి 1500 రూపాయల జరిమానా

8 మందికి ఒక్కొక్కరికి 2500 రూపాయల జరిమాన

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ముధోల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన బైంసా ఏఎస్పీ




**ముధోల్:01నవంబర్(తెలంగాణ సేన న్యూస్) :** మండల కేంద్రమైన ముధోల్ సర్కిల్ పోలీసు కార్యాలయాన్ని శనివారం బైంసా ఏఎస్పి అవినాష్ కుమార్ తనిఖీలు చేశారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఆయనకు పోలీసులు గౌరవ వందనం తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ అవినాష్ కుమార్ మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, పోలీసుల విధుల గురించి సీఐ మల్లేష్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసును చేదించడంలో సీఐ మల్లేష్ ను ఎస్సై బిట్ల పెర్సిస్ అభినందించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. రాత్రుల్లో ముమ్మరంగా రెండు విభాగాలుగా బ్లూ కోల్ట్ సిబ్బంది గస్తీని చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీసులు విధుల్లో క్రమశిక్షణగా బాధ్యతయుతంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.ఏ ఎస్పీ వెంట ముధోల్ సీఐ మల్లేష్, ఎస్సై బిట్ల పెర్సిస్ తోపాటు పోలీసులు ఉన్నారు

## ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

### ముధోల్ ఎంపీడీవో లవ కుమార్



**ముధోల్:01నవంబర్(తెలంగాణ సేన న్యూస్) :** ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో లవ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన ముధోల్ లోని నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ పథకంలో మంజూరైన గృహాలను ఇప్పటికే మార్కౌట్ చేశరన్నారు. అదేవిధంగా లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాల పనులు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం పనులు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.ప్రభుత్వం విధించిన నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టాలని లబ్ధిదారులకు తెలియజేశారు. ఎంపీడీవో వెంట గ్రామపంచాయతీ ఈవో ఆన్వర్ఆలీ ఉన్నారు

## అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో



**ముధోల్:01నవంబర్(తెలంగాణ సేన న్యూస్) :** మండల కేంద్రమైన ముధోల్ లోని ఏడో అంగన్వాడి కేంద్రాన్ని ఎంపీడీవో లవ కుమార్ శనివారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రానికి పిల్లల హాజరు పట్టిక ను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ వివరాలను అంగన్వాడి టీచర్ ను అడిగే తెలుసుకున్నారు. పిల్లల బరువు,ఎత్తు పోషకారాన్ని అందించాలన్నారు. గర్భిణీలకు, బాలింతలకు విధిగా భోజనాన్ని గుడ్లను అందజేయాలని సూచించారు. ప్రతిరోజు అంగన్వాడి కేంద్రాలకు పిల్లలను వచ్చే విధంగా చూడాలని తెలియజేశారు. ఎంపీడీవో వెంట గ్రామపంచాయతీ ఆన్వర్ ఉన్నారు.

## ఘనంగా జక్కని సంజయ్ పెళ్లి వేడుకలు.

### బిసి ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ వివాహ వేడుకలు.



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి, నవంబర్ 01** :ఓబిసి ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కన్ సంజయ్ కుమార్ వివాహ వేడుకలు కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ క్రాస్ ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బీసీ అజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుడికల భాస్కర్, బీసీ ఆజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్, స్టూడెంట్ రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిమధుసూదన్ రాజ్, జినుకల లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షులు గజవెల్లి మనోహర్, క్యాతం మహేందర్ హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు పంజాల తిరుపతి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు వడ్లూరి రాజేష్, తిరుపతి, సింహాద్రి పాత్రికేయులు జూపాక శివమణి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## తానుర్ మండల సోయా రైతుల కష్టాలను తీర్చిన ఆనందరావు పటేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బైంసా





**తానూర్:నవంబర్ 01:తెలంగాణ సేన న్యూస్** : తెలంగాణ రాష్ట్రంలో సోయ కొనుగోలను ప్రారంభించిన ప్రభుత్వము. అందుకు సోయా టోకెన్లను రైతులకు అందిస్తున్న సందర్భంగా రైతులందరూ ఉదయం 5గంటల నుండి లైన్ లో నిలబడి తోపులాటలో స్పృహ కోల్పోతున్న సందర్భంలో ఈ విషయాన్ని తెలుసుకున్న ఆనందరావు పటేల్ ఏ ఎమ్ సి గారు బైంసా మరియు తానూరులో ఉన్న రైతుల గోసను చూసి అక్కడ వెళ్లి ఆఫీసర్లతో మాట్లాడుతూ వారు తీసుకొచ్చినటువంటి పాస్ బుక్.ఆధార్ కార్డులను తీసుకొని నంబర్ వైస్ గా టోకెన్ ఇవ్వాల్సిందిగా. అక్కడ తెలపడం జరిగింది. ఎంతో అవస్థ పడుతున్న రైతులందరూ అక్కడ వాళ్ళ కాగితలను ఇచ్చి టోకెన్లను తీసుకుంటున్నారు ఇట్టి విషయాలను ప్రతి ఒక్క రైతు ముధోల్ నియోజకవర్గం లో దృష్టి పెట్టుకొని మీ కాగితాలను మీ సమీపంలో ఉన్న %గూాజూా% ఆఫీసర్లకు ఇచ్చి టోకెన్లను ఎలాంటి తోపులాట లేకుండా తీసుకోవాలని వాళ్ళు కోరడం జరిగింది . తనూర్ తోపులాటలో ఇద్దరు రైతులు స్పృహ కోల్పోయి అంబులెన్స్ లో బైంసాకు తరలించడం జరిగింది . అందుకుగాను మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్ గారు అక్కడ ఉన్న %గూాజూా% కు రైతులు ఆఫీసర్లతో మాట్లాడుతూ ఈ పద్ధతిని అనుసరించాలని కోరడం జరిగింది. అందుకుగాను రైతులంతా హర్షం వ్యక్తం చేస్తూ వాళ్ళ (కాకిదాలను పేపర్లను) ఆఫీసర్లకు ఇచ్చి టోకెన్లను తీసుకుంటున్నారు. ఈరోజు దాదాపు ఒక 1500 మంది రైతులకు తోపులాట నుండి విముక్తి కలిగించి టోకెన్లను ఇవ్వడం జరిగింది.

## ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ





**వేములవాడ, నవంబర్ 1 (తెలంగాణ సేన) :** జిల్లాలోని ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేములవాడ మండలం హన్మాజీపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీ హెచ్ సీ లో సిబ్బంది హాజరు, ఓపీ, మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది, మందులు ఇచ్చే గదిని పరిశీలించారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని, ఇక్కడ అందుతున్న సేవలు, వసతులపై అవగాహన కల్పించాలని నిరంతరం పరీక్షలు చేసి వైద్యం అందించాలని సూచించారు. సర్కార్ దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

## నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


### రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**నవంబర్ 1 (తెలంగాణ సేన) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సూచించారు.శనివారం ఎర్రగడ్డ డివిజన్ లో వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎర్రగడ్డ డివిజన్ లో ప్రతి గడపకు చేరవేయలని సూచించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

### బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**తెలంగాణ సేన, వరంగల్ :** నర్సంపేట పట్టణానికి చెందిన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఖనిజాభివృద్ధి శాఖ మాజీ డైరెక్టర్ నాడెం శాంతికుమార్ - సునీత దంపతుల కూతురు ప్రియాంక పటేల్ వివాహానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్ నర్సంపేట బీసీ సంక్షేమ సంఘం నాయకులు గుండు బాబ్జీ, కర్రి శివాజీ, వంగలపుడి శ్రీనివాస్, కీర్తి జమీల్, బొడ్డు శ్రీనివాస్, ఘంటసాల నాగబాబు, బీసీ దుగ్గొండి మండల నాయకులు పల్లె రమేష్ ముదిరాజ్, మద్దెల రమేష్ యాదవ్ లు హాజరై నూతన వధూవరులు ప్రియాంక పటేల్ - మణి రాహుల్ లను నిండు నూరేండ్లు సంతోషంగా సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.

## వారణాశిలో (కాశి) ఘనంగా శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణోత్సవం

### శ్రీ పరాశర వైదిక ఆగమ శాస్త్రవేడ పరిషత్ (3), హైదరాబాద్ వారు కోరిన ప్రకారము



**నవంబర్ 1 (తెలంగాణ సేన)** : దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం , తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ఉత్తర్వుల మేరకు పవిత్ర వారణాశి క్షేత్రంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ, సాంప్రదాయ సంగీత సప్తస్వరాలతో భక్తుల మనసులను పరవశింపజేసింది. శివపార్వతి దివ్య వివాహాన్ని స్మరించుకునే ఈ మహోత్సవం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించింది. ఈ కార్యక్రమం వేములవాడ ఆలయ ప్రతిష్ఠను, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని దేశవ్యాప్తంగా ప్రతిష్ఠించిందని.ఈ కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఈఓ శ్రీమతి రమాదేవి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ బ్రహ్మన్న శ్రీనివాస్ పర్యవేక్షకులు శ్రీ శ్రీనివాస్ సీనియర్ అసిస్టెంట్ శ్రీ ఉన్నారం భాస్కర్ స్థానాచారి ఇన్‌చార్జ్ శ్రీ నమిలికొండ ఉమేష్ మరియు ఆలయ అర్చకులు వేద పండితులు ఉద్యోగులు శ్రీ, నమలికొండ రాజేశ్వర శర్మ , చంద్రగిరి శరత్ , మామిడిపల్లి శరత్ , కట్కూరు వెంకటయ్య పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా కి వన్నెతెచ్చిన అంబాల ప్రభాకర్ (ప్రభు)

### - ప్రముఖ వ్యాపారవేత్త రాజేంద్రప్రసాద్.





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి నవంబర్ 01**: ఇటీవల తమిళనాడు రాష్ట్రంలోని హొసూర్ నగరంలో ఏషియ ఇంటర్నేషనల్ కల్చర్ యూనివర్సిటీ వారు జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు) సామాజిక సేవా రంగంలో గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భం పురస్కరించుకొని పవన్ మోటార్స్ అధినేత రాజేంద్రప్రసాద్ తన షోరూమ్ లో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో గత 20 సంవత్సరాలుగా ఈ ప్రాంత చిత్రకారులుగా పని చేస్తూ బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన దారిలో ' పే బ్యాక్ టు ద సొసైటీ 'అనే నినాదంతో తనకు ఆర్ట్ ద్వారా వచ్చిన డబ్బుల నుండి సమాజ సేవ చేస్తూ అందరి మన్ననలు పొందారు.సామాజిక సేవ రంగంలో గౌరవ డాక్టరేట్ పట్టాకే వన్నె పెరిగిందన్నారు, ఆయన చిత్రకారుడే కాకుండా జర్నలిస్టుగా క్రీడారంగంలో జాతీయస్థాయిలో పథకాలు సాధించి ఈ గడ్డకు వన్నెతెచ్చారని, తను చేస్తున్నటువంటి సామాజిక సేవలో మేము కూడా భాగస్వామ్యం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పబ్బు శ్రీనివాస్, ఇల్లంతకుంట మండలం సిపిఐ కార్యదర్శి మాదారపు రత్నాకర్ ఇతరులు పాల్గొన్నారు.

## చందుర్తి మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం



**చందుర్తి, నవంబర్ 1 (తెలంగాణ సేన) :** నిన్నటి రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు జూబ్లీహిల్స్ ప్రచారంలో భాగంగా ఆపరేషన్ సింధూరం గురించి వల్గర్ గా మాట్లాడడం ఒక ముఖ్యమంత్రి అనే స్థాయి మరిచి తన నోటికి వచ్చినట్టు మాట్లాడడం ఆ స్థాయికి తగదు కాంగ్రెస్ పార్టీ అంటేనే భారతదేశానికీ వ్యతిరేక పార్టీ పాకిస్తాన్ కు అనుకూల పార్టీగా రేవంత్ రెడ్డి మాటలున్నాయి ఇకనైనా ముఖ్యమంత్రి స్థాయి మాటలు ముఖ్యమంత్రి తగ్గట్టుగానే ఉండాలి తప్ప చిన్న స్థాయిగా మాట్లాడి ఆ ముఖ్యమంత్రి గారికి ఉన్న విలువ తీసుకోవడం తగదు ఎలక్షన్ టైం లోరాజకీయలు చేయండి అంతేగాని ఇలా భారతీయ జనతా పార్టీని బద్నామ్ చేయడానికి మన దేశానికి సంబంధించిన విషయం కించపరిచే విధంగా మాట్లాడడం ఈ కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా వుంది ఎలక్షన్లో భాగంగా మీ లబ్ధి కోసం ఇలా నోటికొచ్చిన మాట్లాడడం ఇలాంటి వ్యాఖ్యలు చేసినట్లు కాంగ్రెస్ పార్టీకి ప్రజల బుద్ధి చెప్తారు అని ప్రజలు అన్ని గమనిస్తున్నారు రేపు జూబ్లీహిల్స్ లో గెలిచే పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఒక అక్కాస్తో ఇలాంటి వాక్యాలు జరుగుతుంది ఒక ముఖ్యమంత్రి స్థాయి ఉండి ఇలా మాట్లాడడం రేవంత్ రెడ్డి కీ తగదు రేపటి రోజున గెలిచే పార్టీ జూబ్లీహిల్స్ భారతీయ జనతా పార్టీ ఇలాంటి వాక్యాలు మరలా చేసిన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించడానికి భారతీయ జనతా పార్టీ ప్రతి కార్యకర్త కంకణం కట్టుకుని ఉన్నాడు ఖబర్దార్ రేవంత్ రెడ్డి ఇకనైనా మీ మాటలు అట్టిబట్టి మీ పని మీరు చేసుకొంర్రి పార్టీని బధనం చేసే విధంగా చేస్తే మాత్రం ఊరుకునేది లేదు. అని మండల పార్టీ అధ్యక్షులు మొకిలే విజేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పొంచెట్టి రాకేష్,మండల ప్రధాన కార్యదర్శి పేరుక గంగరాజు, యువ మోర్చా మండల అధ్యక్షుడు మోత్కుపల్లి రాజశేఖర్ , కిసాన్ మోర్చా మండలం అధ్యక్షుడు చింతకుంట సాగర్, సీనియర్ నాయకులు చినుముల హనుమయ్య చారి, మట్కా మల్లేశం,బందెల వెంకటేష్,బోరగాయ తిరుపతి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ‘విత్ మై ఓల్డ్ ఫ్రెండ్ 393’

**అంబాసిడర్‌తో కారుతో సీఎం చంద్రబాబు**

**తాను 3 దశాబ్దాల క్రితం ఉపయోగించిన కారును పరిశీలించిన చంద్రబాబు**

**దానితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న సీఎం**



సెలబ్రిటీలు, పొలిటీషియన్స్‌కు సంబంధించిన ప్రతిదీ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంటాయి. వారికి ఇష్టమైన కార్లు, ఫుడ్ మెనూ, వస్తువులు, పెంపుడు జంతువులు వంటివి ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటాయి. ఇదిలా ఉండగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకి ఎంతో ఇష్టమైనది తన అంబాసిడర్ అని తెలుస్తోంది. దానితో అతనికి ముప్పై ఏళ్ల అనుబంధం ఉంది. ఆ కారును ఎంతో అపురూపంగా చూసుకుంటారట. ఇప్పటివరకు రాజకీయంగా పరంగా కొందరికి ఈ కారు గురించి తెలిసి ఉంటుంది. తాజాగా దీనికి సంబంధించిన ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.సాధారణ వ్యక్తులే కాదు పొలిటికల్ లీడర్స్, సెలబ్రిటీలు వరకు ప్రతీ ఒక్కరికి ఎంత ఎదిగినా కొన్ని మధుర స్మృతులు అయితే మర్చిపోలేని జ్ఞాపకాలుగా మిగిలిపోతుంటాయి. వాటిని చూసుకుని మురిసిపోతుంటారు. 1995లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారు. అప్పట్లో ఉన్న ఏకైక కారు అంటే అంబాసిడర్ కారు అనే చెప్పవచ్చు మరి. దానికి ఉన్న క్రేజ్ ఇప్పటికీ తగ్గలేదు అంటే ఆశ్చర్యమే లేదు.ఏపీ 09 జీ 393 నెంబర్ కలిగిన అంబాసిడర్ కారును చంద్రబాబు 30 ఏళ్ల కిందట ఉపయోగించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ వాహనంలోనే విస్తృతంగా పర్యటించేవారు. ఈ అంబాసిడర్ కారు చంద్రబాబు సొంత వాహనం. దీన్ని ఎంతో జాగ్రత్తగా చూసుకుంటున్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు కాన్వాయ్ వెళ్లే దారిలో అడ్డుగా నిలిపిన ఆ కారు ఎవరిది?

**సీబీఎన్ బ్రాండ్ కార్:** ముఖ్యమంత్రి చంద్రబాబు తాను మూడు దశాబ్దాల క్రితం ఉపయోగించిన అంబాసిడర్ కారును పరిశీలించి, దాంతో గతంలో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 393 నంబరుతో ఉన్న అంబాసిడర్ వాహన శ్రేణిలో అప్పట్లో రాష్ట్రమంతా పర్యటించేవారు. 393 అంబాసిడర్ అంటేనే సీబీఎన్ బ్రాండ్ కార్ అనేలా అది గుర్తింపు పొందింది. ప్రస్తుతం నాలుగోసారి సీఎంగా ఉన్న చంద్రబాబు భద్రతా కారణాల రీత్యా ప్రస్తుతం ఆధునిక వాహనాలు వినియోగిస్తున్నారు. తన సొంత కారు అయిన నాటి అంబాసిడర్ 393ను మాత్రం అపురూపంగానే చూసుకుంటున్నారు. ఇప్పటి వరకు హైదరాబాద్‌లో ఉన్న ఈ కారును ఇటీవల మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి తీసుకొచ్చారు. పార్టీ కార్యాలయానికి వచ్చి తిరిగి వెళ్తున్న సమయంలో ఆనాడు తాను వాడిన అంబాసిడర్ కారును పరిశీలించి, ఆ కారులో తన ప్రయాణ స్మృతులను నెమరువేసుకొన్నారు. ‘విత్ మై ఓల్డ్ ఫ్రెండ్’ అంటూ ఆ కారుతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న చంద్రబాబు ఎక్స్ వేదికగా ఆ ఫోటోలు పంచుకున్నారు.నా పాత మిత్రుడు 393 అంబాసిడర్: స్వయంగా సీఎం చంద్రబాబు తన ఎక్స్ వేదికగా ఫొటోలు షేర్ చేసి, దానికి తన సందేశాన్ని జోడించారు. అది ఏమిటంటే నా పాత మిత్రుడు 393 అంబాసిడర్‌తో కలిసాను. ఒకప్పుడు ఈ కారులోనే ఏపీ అంతా ప్రయాణించాను. దీంతో ఎన్నో మధుర జ్ఞాపకాలు ఉన్నాయి. అంటూ సీఎం చంద్రబాబు తన 3 దశాబ్దాల నాటి అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

# అయ్యప్ప దీక్షతో వచ్చాడని స్కూల్‌కు నో ఎంట్రీ

**డీఈవో జోక్యంతో యాజమాన్యం వెనక్కి**

**విజయవాడ జీఐజీ స్కూల్‌లో అయ్యప్పమాల వివాదం**

**విద్యార్థి అయ్యప్ప మాలలో వచ్చాడని నిరాకరణ, అయ్యప్ప స్వాముల ఆందోళనతో వెనక్కి తగ్గిన యాజమాన్యం**

గత కొద్ది కాలంగా దేశంలోని పాఠశాలల్లో వస్త్రధారణపై గొడవలు జరుగుతూనే ఉన్నాయి. అలాంటి ఘటనే విజయవాడ గొల్లపూడి జీఐజీ ఇంటర్నేషనల్ హై స్కూల్?లో జరిగింది. అయ్యప్ప మాలలో వచ్చాడు అని యాజమాన్యం స్కూల్ నుంచి ఇంటికి పంపింది. విజయవాడ నగరంలో ఇది కేవలం 20రోజుల వ్యవధిలో రెండో ఘటన కావడం గమనార్హం.మొన్న విజయవాడ భవానీపురం బెజవాడ రాజా రావు హైస్కూల్?లో ఇదే తరహా ఘటన చోటుచేసుకుంది. అయితే డీఈఓ స్కూల్ యాజమాన్యం పై సీరియస్ అవడంతో బెజవాడ రాజా రావు స్కూల్ యాజమాన్యం వెనక్కి తగ్గింది .ఇప్పుడు గొల్లపూడి జీఐజీ ఇంటర్నేషనల్ హై స్కూల్?లో జరిగింది.విద్యార్థిపై యాజమాన్య దురుసు ప్రవర్తన: అయ్యప్ప మాల వేసుకొని రావడానికి ఇది గవర్నమెంట్ స్కూల్ కాదు అని స్కూల్ యాజమాన్యం దురుసుగా ప్రవర్తించింది. అయ్యప్ప స్వాములు స్కూల్ దగ్గరకు భారీగా చేరుకున్నారు. స్కూల్ యూనిఫామ్ వేసుకొని, షూ కూడా వేసుకొని వస్తేనే స్కూల్?లోకి అనుమతి అని స్కూల్ యాజమాన్యం తేల్చి చెప్పింది. స్వాములు, ఏబీవీపీ విద్యార్థి భారీగా స్కూల్ వద్దకు చేరుకోవడంతో డీఈఓ తో మాట్లాడిన తరవాత యాజమాన్యం దిగి వచ్చింది.అంతేకాకుండా స్కూల్ యాజమాన్యం అయ్యప్ప స్వాములకు క్షమాపణ చెప్పింది. అయ్యప్ప దీక్షలో ఉన్నత కాలం యూనిఫామ్ లేకుండా రావడానికి ఒప్పుకుంది. ఇంకోసారి ఇలాంటి ఘటనలు జరిగితే ఆంధ్రప్రదేశ్?లో ఉన్న స్వాములు అందరం కలసి పోరాటం చేస్తాం అని అయ్యప్ప స్వాములందరూ తీవ్రస్థాయిలో హెచ్చరించారు.



**గతంలో సైతం ఎన్నో:** కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మ ండలంలోని బలపనూరులో చోటు చేసుకుంది. జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థి అయ్యప్ప మాలధారణ చేసే స్కూలుకు హాజరయ్యాడు. దీంతో ఆగ్రహించిన సైన్సు టీచర్ మాలతో స్కూలుకు రావద్దని, మాల తీసేయాలని సూచించాడు. అంతేకాకుండా అయ్యప్ప మాలను స్వయంగా తీసేయించి విద్యార్థిని ఇంటికి పంపారు. దీంతో ఆగ్రహించిన తల్లిదండ్రులు, హిందూ సంఘాలు స్కూలుకు వచ్చి సైన్సు ఉపాధ్యాయుడిని నిలదీశారు. తాను చేసింది తప్పు అంటూ విద్యార్థి తల్లిదండ్రులకు క్షమాపణ చెప్పారు. దీంతో గొడవ సద్దుమణిగింది.అయ్యప్ప మాల తీసి బడికి రావాలన్న ఫాదర్: అయ్యప్ప మాల ధరించి బడికి వచ్చిన విద్యార్థిని నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం కరివేన గ్రామంలోని డీపాల్ పాఠశాల ఫాదర్ అడ్డుకోవడం వివాదానికి దారితీసింది. విద్యార్థి కుటుంబసభ్యులు తెలిపిన ప్రకారం ఏడో తరగతి చదువుతున్న ఆంజనేయరెడ్డి అయ్యప్ప మాల ధరించి బడికి వచ్చాడు. మాల తీసివేసి, బూట్లు ధరించి వస్తేనే పాఠశాలలోకి అనుమతిస్తామని, లేదంటే వెళ్లిపోవాలని ఫాదర్ ఆనంద్ స్పష్టం చేశారు.

# హైదరాబాద్-విజయవాడ హైవేపై వాహనాల రద్దీ

**5 కి.మీ మేర నిలిచిన వాహనాలు**

**చిట్యాల వద్ద హైదరాబాద్-విజయవాడ హైవేపై వాహనాల రద్దీ**

**రైలు వంతెన కింద భారీగా చేరిన వరద నీరు**

**నెమ్మదిగా కదులుతున్న వాహనాలు**

**5 కి.మీ. మేర నిలిచిన వాహనాలు**



హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ నెలకొంది. పెద్దకాపర్తి నుంచి చిట్యాల వరకు సుమారు 5 కిలోమీటర్ల మేర వాహనాలు క్యూ కట్టాయి. ఇటీవల కురిసిన వర్షాలకు నల్గొండ జిల్లా చిట్యాల పట్టణంలో రైల్వే బ్రిడ్జి కింద భారీగా నీరు చేరింది. దీంతో హైదరాబాద్-విజయవాడ రహదారిపై వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. వాహనాల్లోకి వరద నీరు చేరి, కొన్ని వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. దీంతో వాహనాదారులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. ఇటీవల మొంథాన్ తుపాను ప్రభావంతో నల్గొండ జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి.అన్నదాతకు అపార నష్టం : మొంథా తుపాను నల్గొండ జిల్లాలో అన్నదాతలకు తీవ్ర నష్టం మిగిల్చింది. కోత దశలో ఉన్న వేలాది ఎకరాల పంటలు నీటి పాలయ్యాయి. ముఖ్యంగా వరి, పత్తి పంటలు అధికంగా దెబ్బ తినడంతో అన్నదాతలు కన్నీరు మున్నీరవుతున్నారు. ఇప్పటికే కోసిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించినా, అక్కడా ధాన్యం రాశులను వర్షం నీరు ముంచెత్తింది. వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లిందని, ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. మొంథా తుపాను ప్రభావం ఉమ్మడి నల్గొండ జిల్లాను ఇప్పట్లో వదిలేలా కనిపించడం లేదు. నాగార్జున సాగర్, దేవరకొండ నియోజకవర్గాల్లో భారీ వర్షాలకు కోతకు వచ్చిన వరి పొలాలు నేలవాలాయి. వరి కంకులు విరిగిపోయి, మట్టిలో కూరుకుదపోయాయి. పత్తి వేసిన రైతులకు భారీగా నష్టం వాటిల్లింది. నల్లగా మారి బూజుపట్టి నేల రాలిపోతుంది. చేలల్లో మోకాల్లోతు నీళ్లు నిలవడంతో పత్తి మొక్కలు నేల వాలిపోయాయి. కొన్నిచోట్ల మిరప, బత్తాయి తోటలు దెబ్బతిన్నాయి. అకాల వర్షాలు, తుపాను ప్రభావంతో పంటలు నష్టపోయామని రైతులు గగ్గోలు పెడుతున్నారు.నాగార్జున సాగర్ నియోజకవర్గంలో హాలియా, అనుముల, నిడమనూరు, పెద్దపూర మండల కేంద్రంలో కురిసిన భారీ వర్షాలు రైతులను కోలుకోలేని దెబ్బతీశాయి. పులిమామిడి, వెంకటాపురం, చింతగూడెం, ఊట్కూరు, అలీనగర్, నిడమనూరు, ఇబ్రహీంపేట, పెద్ద గూడెం, చిన్న గూడెం ప్రాంతాల్లో పత్తి, వరి తడిచి ముద్దైంది. పది రోజుల్లో చేతికొచ్చే పంట, అకాల వర్షాలు, తుపాను ప్రభావంతో నేలకు ఒరిగిపోయిందని కర్షకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సాయం అందించకపోతే, అప్పుల్లో కూరుకుపోతామని గోడు వెల్లబోసుకుంటున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, పంట నష్టాన్ని అంచనా వేసి, తమకు పరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కలెక్టర్లు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బంది లేకుండా వెనువెంటనే ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. అవసరమైతే అర్ధరాత్రి అయినా సరే కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్లు పేర్కొన్నారు.

# ప్రభుత్వ స్థలంలో భారీ అక్రమ నిర్మాణం

**ఐదంతస్తుల భవనాన్ని కూల్చివేసిన హైడ్రా**

**మియాపూర్?లోని సర్వే నంబర్? 100లో వెలిసిన భారీ అక్రమ నిర్మాణం**

**హెచ్‌ఎండీఏ ఫెన్సింగ్ తొలగించి అక్రమ నిర్మాణం చేపట్టిన నిర్మాణదారులు**

**ఐదంతస్తుల భవనాన్ని కూల్చివేసిన హైడ్రా**

హైదరాబాద్ శేరిలింగంపల్లి మండల పరిధిలోని మియాపూర్‌లోని సర్వే నంబర్ 100లో వెలిసిన భారీ అక్రమ నిర్మాణాన్ని హైడ్రా కూల్చివేసింది. సర్వే నంబర్లు మార్చి, ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణం జరిపారంటూ హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాన్ని తొలగించేందుకు హెచ్‌ఎండీఏ, హైడ్రా అధికారులు ఇవాళ ఉదయం రంగంలోకి దిగారు. దీంతో అక్కడ భారీగా పోలీసులు మోహరించారు.

**అక్రమ నిర్మాణంపై అనుమతులు :** నిర్మాణదారులు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా అనుమతులు పొందేందుకు అక్రమ మార్గాన్ని ఎంచుకున్నారు. ప్రభుత్వ స్థలమైన 100 సర్వే నంబర్?కు బదులుగా అమీన్‌పూర్ మున్సిపాలిటీకి చెందిన 307, 308 సర్వే నంబర్లను ఉపయోగించి నిర్మాణానికి అనుమతులు తీసుకున్నట్లు స్థానికులు ఆరోపించారు.ప్రభుత్వ ఫెన్సింగ్ తొలగించి అక్రమ నిర్మాణం : స్థానికుల ఫిర్యాదు మేరకు నిర్మాణదారులు అక్రమంగా అనుమతులు పొందారని, ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపట్టారని తేలడంతో వారిపై అధికారులు చర్యలు తీసుకున్నారు. కబ్జాదారులు గతంలో హెచ్?ఎండీఏ ఏర్పాటు చేసిన ఫెన్సింగ్? తొలగించి అక్రమ నిర్మాణం చేపట్టారు. గతంలో ఈ స్థలంపై హైకోర్టు ప్రభుత్వ భూమిగా తీర్పు ఇచ్చింది. ఇప్పటికీ సుప్రీంకోర్టులో దీనిపై స్టేటస్? కో కూడా ఉంది.

**నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ :** ఈ నేపథ్యంలో అక్రమ నిర్మాణాన్ని కూల్చేందుకు హెచ్?ఎండీఏ, హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. కూల్చివేత సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు అధికారులు భారీగా పోలీసులను, హైడ్రా సిబ్బందిని మోహరించారు. ఈ భూ వివాదంపై, అక్రమ నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన వారిపై, అలాగే ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## కాశీబుగ్గ తొక్కిసలాటపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

**రూ.2 లక్షల పరిహారం**

**శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట**


**9 మంది భక్తుల మృతి**

**ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ప్రధాని మోదీ**

**పీఎం జాతీయ సహాయ నిధి నుంచి ఎక్స్‌గ్రేషియా ప్రకటన**

**మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల ఆర్థిక సాయం**

**గాయపడిన వారికి రూ. 50,000 పరిహారం**



ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగి 9 మంది మరణించిన ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర సంఘటన అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపిన ప్రధాని, బాధితులకు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు.ఈ ఘటనపై స్పందించిన ప్రధాని మోదీ, “ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట అత్యంత బాధాకరం. తమ సన్నిహితులను, కుటుంబసభ్యులను కోల్పోయిన వారికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను” అని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.అదేవిధంగా, ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. గాయపడిన వారికి రూ. 50,000 ఆర్థిక సహాయం అందిస్తామని ప్రధాని కార్యాలయం వెల్లడించింది. ఆలయంలో జరిగిన ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**కండువా కప్పి ఆహ్వానించిన కేటీఆర్**

**టీడీపీలో సుదీర్ఘకాలం పని చేసిన శ్రీనివాస్ నాయుడిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నామన్న కేటీఆర్**

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి**

**కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శ**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు జరిగాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయుడు, పలువురు పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసిన శ్రీనివాస్ నాయుడును పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించిందని, ఎన్నో హామీలు ఇచ్చిందని, కానీ ఒక్కటీ నెరవేర్చలేదని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామని అన్నారు.ఎమ్మెల్యే, మంత్రి లేదా ముఖ్యమంత్రి పదవి ఏదైనా ప్రజలు పెట్టిన భిక్ష అని ఆయన అన్నారు. అలాంటి ప్రజలను ‘మీరు ఓటు వేయకుంటే ఏమీ ఇవ్వం’ అని బెదిరించడమేమిటని ప్రశ్నించారు. ఈ దేశంలో ఎన్టీఆర్, ఇందిరా గాంధీలను కూడా ప్రజలు ఓడించారని గుర్తు చేశారు. అలాంటిది ప్రజలకు మూడడుగుల రేవంత్ రెడ్డి ఎంత అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి తనకు తాను చక్రవర్తిగా భావిస్తున్నారని మండిపడ్డారు.సంక్షేమ పథకాలు ఆపేస్తామని బెదిరిస్తే, అదే ప్రజలు జూబ్లీహిల్స్‌లో ఆయన తోక కట్ చేసే ఆలోచనలో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఈ ఉప ఎన్నికల్లో బుద్ధి చెబుతారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక చేసిన ఒక్క మంచి పని చెప్పాలని నిలదీశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చిందని కానీ ఒక్క పని కూడా చేయలేదని విమర్శించారు.ముఖ్యమంత్రి అంటే ప్రజల సొమ్ముకు ధర్మకర్త అని గుర్తించాలని అన్నారు. ముఖ్యమంత్రి గారూ, మనది ఐదేళ్ల తాత్కాలిక ఉద్యోగం మాత్రమే, ఆ తర్వాత ప్రజలకు ఇష్టం లేకుంటే మనల్ని చెత్తబుట్టలో పడేస్తారని హెచ్చరించారు. ఇటీవల జూబ్లీహిల్స్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో పార్టీ అభ్యర్థి మాగంటి సునీత తన భర్త గుర్తుకు వచ్చి ఏడిస్తే, దానిని కూడా కాంగ్రెస్ రాజకీయం చేసిందని మండిపడ్డారు.

## దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన నేను దేశద్రోహినా?

**కిషన్ రెడ్డిపై అజారుద్దీన్ ఫైర్**

**తనను దేశద్రోహి అనడంపై తీవ్రంగా స్పందించిన అజార్**

**కిషన్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరిక**

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసమే బీజేపీ నన్ను టార్గెట్ చేస్తోందని ఆరోపణ**



కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తనను “దేశద్రోహి” అనడంపై తెలంగాణ మంత్రి, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్టు ఆయన హెచ్చరించారు. ఈరోజు ఓ న్యూస్ ఛానల్‌తో మాట్లాడిన అజారుద్దీన్, కిషన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.“దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన నేను దేశద్రోహినా?” అని అజారుద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణల నుంచి న్యాయస్థానం తనకు క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తుచేశారు. అయినప్పటికీ, మాట్లాడటానికి మరే అంశం లేక బీజేపీ నేతలు పదేపదే పాత ఆరోపణలనే తిరగదోడుతున్నారని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను దృష్టిలో ఉంచుకునే బీజేపీ తనను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తోందని ఆరోపించారు. కిషన్ రెడ్డికి క్రికెట్ గురించి ఏం తెలుసని అజారుద్దీన్ ప్రశ్నించారు. “ఆయనకు కనీసం క్రికెట్ బ్యాట్ అయినా సరిగ్గా పట్టుకోవడం వచ్చా?” అంటూ ఘాటుగా విమర్శించారు. తన మంత్రి పదవి కేవలం ఆరు నెలల పాటేనని, త్వరలో ఎమ్మెల్సీ కాలేరని వస్తున్న విమర్శలపైనా ఆయన స్పందించారు. ఈ విమర్శలన్నింటికీ కాలమే సరైన సమాధానం చెబుతుందని అజారుద్దీన్ పేర్కొన్నారు.

# తూర్పు కనుమలను కాపాడండి



తూర్పు కనుమలు ఉత్తరాంధ్ర జీవనాడి. ప్రస్తుతం ఈ కనుమలు ప్రమాదం అంచున ఉన్నాయి. అడవులను నరకడం వల్ల ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. దీంతో ఉత్తరాంధ్రకు నీటిని అందించే అనేక వాగులు... తూర్పు కనుమలు ఉత్తరాంధ్ర జీవనాడి. ప్రస్తుతం ఈ కనుమలు ప్రమాదం అంచున ఉన్నాయి. అడవులను నరకడం వల్ల ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. దీంతో ఉత్తరాంధ్రకు నీటిని అందించే అనేక వాగులు, వంకలు ఎండిపోయే ప్రమాదం ముంచుకొస్తోంది. దీనిని అరికట్టేందుకు ప్రభుత్వం నడుం బిగించాలి. ఈ వాగు వంకల పరీవాహక ప్రాంతంలో చెట్లు లేకపోవడంతో వన్య మృగాలు, పలు జాతుల పక్షులు అంతరించిపోయాయి. గిరిజనులకు కూడా అడవి నుంచి వచ్చే ఫలసాయం తగ్గిపోయింది. కేవలం చింత, పనస వంటి అటవీ ఫలసాయం మాత్రమే ప్రస్తుతం గిరిజనులకు లభిస్తోంది. వీరికి ఆదాయం లేకపోవడంతో మనుగడ సమస్య ఏర్పడింది. వీరు ఇప్పుడు మైదానాలకు వలసపోతున్నారు. ఈ పరిస్థితిని తప్పించేందుకు ప్రభుత్వం ఒక సమగ్రమైన ప్రణాళికను రూపొందించాలి. ఉత్తరాంధ్రకు రాబోయే నీటి కొరతను తప్పించాలంటే ఆ వాగు వంకల ప్రవాహాల వెంట మనం అడవులను సృష్టించాలి. విస్తృతంగా పండ్ల మొక్కలను నాటాలి. స్థానికంగా ఉండే మొక్కలతో అడవులను పెంచడం వల్ల పర్యావరణ సమతుల్యతను కాపాడినవాళ్లం అవుతాము. కాఫీ ప్లాంటేషన్లకు నీడ కోసం వాడుతున్న సిల్వర్, ఓక్ వంటి విదేశీ జాతుల మొక్కల పెంపకాన్ని తగ్గిస్తే మంచిది. స్థానికంగా పెరిగే తెల్ల మద్ది, నల్ల మద్ది, మామిడి, జామ, ఉసిరి, చింత వంటి మొక్కల ద్వారా అడవులు పెంచి కాఫీ, మిరియాల వనాలను వృద్ధి చేయాలి. తద్వారా గిరిజనులకు ఉపాధి లభిస్తుంది. జంతువులకు, పక్షులకు ఆహారమూ లభిస్తుంది. తూర్పు మన్యంలో నిమ్మ జాతి మొక్కలు విరివిగా పెరుగుతాయి. కాబట్టి నిమ్మ, నారింజ, బత్తాయి, కమల, పంపర పనస వంటి మొక్కలను పెంచాలి. మన్యంలో పండే రాజ్మా చిరుధాన్యాలు వంటి ఉత్పత్తులను కూడా విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చవచ్చు. మిరియాలు, కాఫీ, పసుపు, పనస ఆధారంగా మనం విలువ జోడించే సముదాయాలను రూపొందించటం వల్ల వేలాది మంది గిరిజనులకు ఉపాధి లభిస్తుంది. ఈ మన్యంలో పనస ఎక్కువగా పండేందుకు అనుకూలమైన వాతావరణం ఉంటుంది. అయితే పనస తక్కువగా పండే రాష్ట్రాల్లో పనస విలువ ఆధారిత ఉత్పత్తుల మీద ఎక్కువ ప్రయోగాలు జరుగుతున్నాయి. కానీ విస్తృతంగా పనస పండే తూర్పు మన్యంలో ఈ సౌకర్యాలు గానీ, శిక్షణ గానీ లేదు! స్థానికంగా లభించే వెదురు, కలపతో వస్తువులు, బొమ్మలు తయారు చేయడం గిరిజనులకు నేర్పించాలి. ఇది వారికి ఆదాయాన్ని ఇస్తుంది. పండిన పంటకు విలువ జోడించడం మీద కూడా వారికి శిక్షణనివ్వాలి. వారు తరతరాలుగా ఆచరిస్తున్న కళలను ప్రభుత్వం పునరుద్ధరించాలి. ఇలా పర్యావరణంపై దృష్టి పెట్టడం ద్వారా నాలుగైదు సంవత్సరాల్లోనే తూర్పు మన్యాన్ని దట్టమైన అడవిగా, వర్షాన్ని గ్రహించే మంచి వనాలుగా మార్చవచ్చు. గిరిజనులున్న భూముల్లో అడవులతో పాటు వ్యవసాయ పర్యాటకాన్ని రూపొందించవచ్చు. ఇప్పటికే ఉన్న పర్యాటకానికి ఈ వ్యవసాయ పర్యాటకం ఊతం ఇస్తుంది. కొత్తగా ఉపాధి అవకాశాలు సృష్టించడానికీ వీలు కలుగుతుంది.

## మీ మెదడుకి పదును ఈ చిత్రం.. గొర్రెపిల్లలో ఉన్న ముఖాలు ఎన్నో చెప్పుకోండి చూద్దాం

అర్ష్‌దీప్ సోని అనే వినియోగదారు ఫేస్‌బుక్‌లో ఒక ఆప్టికల్ భ్రమ చిత్రాన్ని షేర్ చేశారు. ఇది



నెటిజన్లను కలవరపెడుతోంది. మొదటి చూపులో ఇది కొండ ప్రాంతంలో విశ్రాంతి తీసుకుంటున్న గొర్రెపిల్ల చిత్రంలా కనిపిస్తుంది. అయితే కళాకారుడు ఈ చిత్రంలో చాలా మానవ ముఖాలను తెలివిగా దాచిపెట్టాడు. ఈ ముఖాలను కనుగొనగలిగే వారిని మేధావులు అంటారు. ప్రస్తుతం ఒక ఆప్టికల్ భ్రమ చిత్రం సోషల్ మీడియాలో చక్కట్లు కొడుతోంది. ఇది మేథస్సుకి పదును పెడుతుంది. దీనిలో ఇంటర్నెట్ వినియోగదారులు గొర్రెపిల్లలా కనిపిస్తున్న ఆప్టికల్ భ్రమ ఫోటోలో దాగి ఉన్న మానవ ముఖాలను కనుగొనమంటూ సవాల్ విసిరారు. ఇటువంటి ఫోటో పజిల్స్ పరిశీలన నైపుణ్యాలను మెరుగుపరచడమే కాదు మీ విమర్శనాత్మక ఆలోచనను కూడా పెంచుతాయని తెలిసిందే. ఈ ఆప్టికల్ ఇల్యూషన్‌ను అర్ష్‌దీప్ సోని అనే యూజర్ ఫేస్‌బుక్‌లో షేర్ చేశారు. ఇది నెటిజన్లను ఆశ్చర్యపరిచింది. మొదటి సారి చూస్తే ఈ ఫోటోలో ఉంది ఇది కొండ ప్రాంతంలో విశ్రాంతి తీసుకుంటున్న గొర్రెపిల్లలా కనిపిస్తుంది. అయితే ఇది సాధారణ చిత్రం కాదు. ఇందులో కళాకారుడు చాలా మానవ ముఖాలను కూడా తెలివిగా దాచిపెట్టాడు. వాటిని గుర్తించే వ్యక్తిని మేధావి అని పిలుస్తారు. అయితే ఈ ముఖాలను వెంటనే గుర్తించడం కష్టం. అందుకే దీనిని ఆప్టికల్ భ్రమకు సరైన ఉదాహరణగా పిలుస్తున్నారు. ఈ డ్రాయింగ్‌లో మీరు ఎన్ని దాచిన ముఖాలను కనుగొనగలరనేది నిజమైన సవాలు. మరి మీరు ఈ సవాలును స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నారా? ఇప్పుడు క్రింద ఇవ్వబడిన చిత్రాన్ని జాగ్రత్తగా చూసి.. మీరు ఎన్ని ముఖాలను చూశారో మాకు చెప్పండి? మీరు 5 , 10, 15 ముఖాలా అనేవి గుర్తించండి. వాస్తవంగా ఈ ఫోటోలో ఎన్ని ముఖాలు దాగున్నాయో గుర్తించడం నిజమైన సరదా.. అవును నిజంగా ఆ ఫోటోలో దాగున్న ముఖాలను కనుగొనడం ఒక ఫన్నీ ఫీలింగ్..


## ఈ కూరగాయను తక్కువ అంచనా వేయకండి.. ఎన్నో రోగాలకు మందు ఇది..!





అందరూ ఎక్కువగా ఇష్టపడే కూరగాయల లిస్ట్ లో వంకాయ ఉండకపోవచ్చు. కానీ దీనిలో ఉన్న పోషకాల విలువ మాత్రం చాలా ఎక్కువ. ఇది ఎన్నో వ్యాధులతో పోరాడే శక్తిని సహజంగా ఇవ్వగలదు. దీని రుచి నచ్చక తినని వాళ్లైనా.. దీని ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే ప్రతిరోజూ తినే అలవాటు చేసుకుంటారు. రోజువారీ ఆహారంలో మనం ఎన్నో కూరగాయలు వాడుతాం. కానీ కొన్ని సార్లు వంకాయను తినం.. ఎందుకంటే దాని రుచి నచ్చదని అంటాం. కానీ మనం దీన్ని పూర్తిగా తినకపోవడం ఆరోగ్యానికి ఉపయోగపడే గొప్ప ఔషధాన్ని దూరం చేసుకున్నట్లే అవుతుంది. వంకాయలో ఫైటోన్యూట్రియంట్స్ అనే రసాయనాలు మెదడు పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇవి మెదడులోని నర కణాల మధ్య సంబంధాన్ని బలోపేతం చేస్తాయి. దాని వల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. మతిమరుపు తగ్గుతుంది. ఇందులో ఐరన్, కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల రోజూ తింటే ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ ఎముకల బలం తగ్గకుండా ఉండాలంటే వంకాయ మంచి సహాయం చేస్తుంది. వంకాయలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, మాంగనీస్ శరీరంలోని కణాలను రక్షించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి కాపాడి.. క్యాన్సర్ కణాలు పెరగకుండా నియంత్రిస్తాయి. వంకాయలో ఐరన్ ఉండటం వల్ల రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయిని పెంచే అవకాశం ఉంటుంది. దీన్ని తరచుగా ఆహారంలో చేర్చడం ద్వారా రక్తహీనత (ఎనిమియా) సమస్యలను తగ్గించవచ్చు. నీరసంగా, అలసటతో ఉన్నవారికి ఇది చాలా ప్రయోజనకరం. డయాబెటిస్ ఉన్నవారు కూడా వంకాయ తినవచ్చు. ఇందులో ఉండే పాలిఫినాల్స్ రక్తంలో గ్లూకోజ్ శాతం తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా ఇది తోడ్పడుతుంది. వంకాయలో ఎక్కువగా ఉండే ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలిగిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. ఫలితంగా శరీర బరువు అదుపులో ఉంటుంది. ఆయుర్వేద నిపుణుల మాటల ప్రకారం.. వంకాయ నిద్రలేమి లాంటి సమస్యలకు సహజ చికిత్సగా ఉపయోగపడుతుంది. ఇది శరీరంలోని అధిక వేడిని తగ్గించి, తల నొప్పి, మలబద్ధకం, గొంతులో గరగర, వాంతులు, శరీరంలో వాపులు, వాత రోగాలకు ఉపశమనం ఇస్తుంది. మొదటి దశలో ఉన్న కిడ్నీ రాళ్లను కరిగించే గుణం కూడా దీనిలో ఉంది. ఈ కూరగాయను మీరు ఇష్టపడకపోయినా.. దీని ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం విస్మరించలేనివి. రోజూ వంకాయను తక్కువ మోతాదులో ఆహారంలో చేర్చడం ద్వారా మన ఆరోగ్యాన్ని చాలా మెరుగుపరుచుకోవచ్చు.

# కిడ్నీలు ప్రమాదంలో ఉంటే కంటిలో కనిపించే సీక్రెట్ లక్షణాలు ఇవే!











మానవ శరీరంలో కిడ్నీలు కీలక పాత్ర పోషిస్తాయి. శరీరంలోని విషాన్ని బయటకు పంపిచడంలో ప్రధాన పాత్ర వహిస్తాయి. అందుకే కిడ్నీల ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తారు ఆరోగ్య నిపుణులు. అయితే ఇప్పుడున్న జీవన శైలీ, తీసుకుంటున్న ఆహారం కారణంగా చాలా మంది కిడ్నీ ఫెయిల్యూర్ వంటి చాలా సమస్యలను ఎదుర్కొంటున్నారు. అయితే కిడ్నీలు ప్రమాదంలో ఉంటే కళ్లలో పలు లక్షణాలు కనిపిస్తాయంట. అవి ఏవో ఇప్పుడు చూద్దాం.

**ఉబ్బిన కళ్లు :** కళ్లు ఉబ్బడం అనేది కొన్నిసార్లు సహజం. అయితే కంటి నిండా నిద్రపోయినా, కళ్లు ఉబ్బినట్లు అనిపిస్తే.. రోజుల తరబడి ఇలానే జరిగితే కాస్త జాగ్రత్తపడాలి అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే. కొన్ని సార్లు మూత్రపిండాలు దెబ్బతింటే కూడా కళ్లు ఉబ్బినట్లు కనిపిస్తాయంట. దీనిని ప్రోటీన్యూరియా అంటారంట. అందుకే ఈ విషయంలో కాస్త జాగ్రత్త అవసరం.

**అస్పష్టమైన కంటి చూపు :** మూత్రపిండాలు ప్రమాదంలో ఉంటే కంటి చూపు అస్పష్టంగా కనిపిస్తుందంట. ఎందుకంటే? అధిక రక్తపోటు, మధుమేహం సమస్యలు ఉన్నవారిలో అవి వారి కంటిలోని రక్తనాళాలను కూడా ప్రభావితం చేయడం వలన దృష్టిలో మార్పు వస్తుంది. ఇది మూత్రపిండాలపై కూడా ప్రభావం చూపిస్తుందంట.

**కళ్లు పొడిబారడం :** కళ్లు పొడిబారడం కొన్ని సమయంలో సహజం. కానీ తరచుగా కళ్లు పొడిబారడం, కంటిలో దురద వంటి సమస్యలు తలెత్తే జాగ్రత్తపడాలని చెప్తున్నారు వైద్యనిపుణులు. ఎందుకంటే మూత్రపిండాల సమస్యతో బాధపడే వారిలో కూడా ఈ సమస్య ఉంటుందంట.

**కళ్లు ఎక్కువగా ఎరుపు రంగులోకి మారడం :** కళ్లకు ఏదైనా గాయం అయినప్పుడు లేదా, దుమ్ము ధూళి పడినప్పుడు మాత్రమే కళ్లు ఎరుపు రంగులోకి మారుతాయి. కానీ మీ కళ్లు ఎప్పుడూ ఎరుపు రంగులో ఉంటే మాత్రం తప్పకుండా ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించాలంట. కళ్లు ఎరుపు రంగులోకి మారడం మూత్రపిండాల వ్యాధికి ప్రధాన కారణం అంటున్నారు నిపుణులు. కిడ్నీ సమస్య ఉన్నవారు రంగులను చూడటంలో కొన్ని సమస్యలు తలెత్తుతాయంటున్నారు ఆరోగ్య నిపుణులు.మూత్రపిండాల సమస్యలు ఉన్న కొంతమందికి కొన్ని రంగులను, ముఖ్యంగా నీలం , పసుపు రంగులను వేరు చేయడం కష్టంగా అనిపించవచ్చు. ఇది ఆప్టిక్ నరాల దెబ్బతినడం లేదా దీర్ఘకాలిక అనారోగ్యం కారణంగా రెటీనాలో మార్పుల వల్ల వస్తుందంట. కిడ్నీ సమస్య ఉన్నవారు రంగులను చూడటంలో కొన్ని సమస్యలు తలెత్తుతాయంటున్నారు ఆరోగ్య నిపుణులు.మూత్రపిండాల సమస్యలు ఉన్న కొంతమందికి కొన్ని రంగులను, ముఖ్యంగా నీలం , పసుపు రంగులను వేరు చేయడం కష్టంగా అనిపించవచ్చు. ఇది ఆప్టిక్ నరాల దెబ్బతినడం లేదా దీర్ఘకాలిక అనారోగ్యం కారణంగా రెటీనాలో మార్పుల వల్ల వస్తుందంట.

# వర్షాకాలంలో వచ్చే వ్యాధులివే.. జాగ్రత్త లేకపోతే కష్టమే!









వర్షకాలం వచ్చిందంటే చాలా వ్యాధులు దండయాత్ర మొదలు పెడుతాయి. వాతావరణంలో మార్పులు, అధిక తేమ వలన అనేక అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. మరీ ముఖ్యంగా ఈ సీజన్‌లో అంటువ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందుతాయి. మనం తీసుకునే ఆహారం, నీరు ద్వారా వైరస్ సంక్రమించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందుకే వర్షాకాలంలో ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని చెప్తుంటారు వైద్య నిపుణులు.ముఖ్యంగా ఈ సీజన్‌లో టైఫాయిడ్ వంటి విష జ్వరాలు ఎక్కువగా వస్తాయి. కాగా ఈ వర్షకాలంలో వచ్చే కొన్ని వ్యాధుల గురించి తెలుసుకుందాం.

టైఫాయిడ్ వర్షకాలంలో టైఫాయిడ్ ఫీవర్ అనేది ఎక్కువగా వస్తుంది. ఎందుకంటే ఈ సీజన్‌లో కలుషితమైన నీరు, సాల్మొనెల్ల టైఫీ బ్యాక్టీరియా వలన ఈ విష జ్వరం వస్తుంది. కలుషితమైన ఆహారం, కలుషితమైన నీరు ద్వారా ఈ బ్యాక్టీరియా అనేది వేగంగా వ్యాపిస్తుందంట. టైఫాయిడ్ వస్తే విపరీతమైన జ్వరం, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయి.కొన్ని సార్లు ఇది ప్రాణానికి కూడా ముప్పు తీసుకొస్తుంది. అందుకే ఈ సీజన్‌లో ఆరోగ్యం పట్ల అస్సలే అశ్రద్ధ చేయకూడదంట.

కలరా , విరేచనాలు : కలరా వ్యాధి అనేది కలుషితమైన నీరు, అపరిశుభ్రమైన ప్రదేశాల వలన త్వరగా వ్యాప్తిచెందుతుంది. ముఖ్యంగా వర్షకాలంలో చాలా మంది దీని బారినపడుతుంటారు. అందుకే కలరా, విరేచనాల విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతుంటారు ఆరోగ్య నిపుణులు.

లెప్టోస్పిరోసిస్ :ఈ బాక్టీరియల్ ఇన్ఫెక్షన్, ముఖ్యంగా ఎలుకల మూత్రం ద్వారా కలుషితమైన నీటి ద్వారా వ్యాపిస్తుంది. భారీ వర్షపాతం, నీరు నిలిచిపోవడంతో బ్యాక్టీరియా ఫామై ఈ వ్యాధి వ్యాపిస్తుంటుంది. దీని వలన జ్వరం, విరేచనాలు వంటి సమస్యలు వస్తుంటాయి.

డెంగ్యూ, మలేరియా :వర్షకాలంలో వచ్చే అంటు వ్యాధుల్లో డెంగ్యూ, మలేరియా కూడా ఒకటి. ఇవి నీరు నిలిచి ఉండటం, అపరిశుభ్రమైన వాతావరణం, దోమలు, కలుషిత ఆహారం తినడం వలన వస్తాయి. చాలా వరకు వర్షకాలం ప్రారంభైన కొన్ని రోజుల్లోనే ఈ కేసులు విపరీతంగా పెరిగిపోతుంటాయి. దీని లక్షణాలు చూస్తే మొదట చలి జ్వరంతో చిన్నగా మొదలై, తీవ్రంగా జ్వరం వస్తుంటుంది. తలనొప్పి, బలహీనత, అలసట ఏర్పడుతాయి.


చికున్‌గున్యా :వర్షకాలంలో వచ్చే వ్యాధుల్లో చికున్ గున్యా ఒకటి. ఇది అపరిశుభ్రత వాతావరణం, కలుషిత ఆహారం వలన వస్తుంది. ఈ వ్యాధి వచ్చిన వారిలో కాళ్లు ఉబ్బడం, కాళ్ల నొప్పులు, విపరీతమైన జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతే కాకుండా ఇది దోమ ద్వారా వ్యాపిస్తుంది. కొన్ని సార్లు ఈ వ్యాధి వచ్చిన వారు దీర్ఘకాలికంగా కూడా ఈ సమస్యలు ఎదర్కొనే అవకాశం ఉంటుందంట.

## ప్రపంచంలో రాత్రి లేని దేశం ఒకటి ఉందని మీకు తెలుసా?

# ఆ దేశ అందాలు చూడానికి రెండు కళ్ళు చాలవు సుమా..




పగలు రాత్రి కలిస్తే రోజు. ప్రపంచంలోని ప్రతి దేశంలో సూర్యోదయం, సూర్యాస్తమం జరుగుతోంది. ప్రజలు రోజులో పగలు తమ పనులు విధులను నిర్వహించి.. రాత్రి సమయంలో విశ్రాంతి తీసుకుంటారు. అయితే ప్రపంచంలో రాత్రి లేని ఒకటి ఉందని మీకు తెలుసా.. ఆ దేశంలో సూర్యుడు కేవలం 40 నిమిషాలు మాత్రమే అస్తమిస్తాడు. మిగిలిన సమయంలో వెలుతురు ఉంటుంది. ఈ దేశం గురించి మరికొన్ని ఆసక్తికరమైన విషయాలు ఏమిటంటే.. పగలు రాత్రి కలిస్తే రోజు. ప్రపంచంలోని ప్రతి దేశంలో సూర్యోదయం, సూర్యాస్తమం జరుగుతోంది. ప్రజలు రోజులో పగలు తమ పనులు విధులను నిర్వహించి.. రాత్రి సమయంలో విశ్రాంతి తీసుకుంటారు. అయితే ప్రపంచంలో రాత్రి లేని ఒకటి ఉందని మీకు తెలుసా.. ఆ దేశంలో సూర్యుడు కేవలం 40 నిమిషాలు మాత్రమే అస్తమిస్తాడు. మిగిలిన సమయంలో వెలుతురు ఉంటుంది. ఈ దేశం గురించి మరికొన్ని ఆసక్తికరమైన విషయాలు ఏమిటంటే.. ప్రపంచంలో చాలా ప్రదేశాలు రహస్యాలతో నిండి ఉన్నాయి. వాటి గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. ప్రపంచంలో వాటి ప్రత్యేకతలకు ప్రసిద్ధి చెందిన అనేక దేశాలు కూడా ఉన్నాయి. వాటిని చూడటానికి , వాటి గురించి తెలుసుకోవడానికి ప్రజలు దూర ప్రాంతాల నుంచి వస్తారు. రాత్రి లేని దేశం ఉందని మీకు తెలుసా. ప్రజలు సౌకర్యవంతమైన జీవితాన్ని గడిపే ఇతర దేశాలలో ఒకటి నార్వే. ఈ దేశంలో రాత్రి ఉండదు. ఇక్కడ సూర్యుడు 40 నిమిషాలు మాత్రమే అస్తమిస్తాడు. మిగిలిన సమయంలో వెలుతురు ఉంటుంది. ఈ ప్రదేశం గురించి మరికొన్ని ఆసక్తికరమైన విషయాలను ఈ రోజు తెలుసుకుందాం. 40 నిమిషాలు మాత్రమే అస్తమించే సూర్యుడు నార్వే యూరోపియన్ ఖండానికి ఉత్తరాన ఉంది. ఇది ఉత్తర ధ్రువానికి చాలా దగ్గరగా ఉంది. ఈ కారణంగా ఇక్కడ చాలా చల్లగా ఉంటుంది. ఈ దేశంలో సూర్యుడు 76 రోజులు అస్తమించడు. దాదాపు రెండున్నర నెలలు, ఇక్కడ రాత్రి 40 నిమిషాలు మాత్రమే ఉంటుంది. ఇక్కడ సూర్యుడు అర్ధరాత్రి 12:40 నుంచి 1:30 గంటల మధ్య దాదాపు 40 నిమిషాలు అస్తమిస్తాడు. అందుకే నార్వేని అర్ధరాత్రి సూర్యుని భూమి అని పిలుస్తారు అని పిలుస్తారు. ప్రజలు పండుగ జరుపుకుంటారు నార్వే ప్రజలు మిడ్‌నైట్ సన్‌ను పండుగగా జరుపుకుంటారు. అర్ధరాత్రి బీచ్‌ను సందర్శించడానికి దూర ప్రాంతాల నుంచి ప్రజలు ఇక్కడికి వస్తారు. ఇది మాత్రమే కాదు.. ఇక్కడి ప్రజలు అర్ధరాత్రి సూర్యుడిని చూడటానికి ట్రెక్కింగ్‌కు కూడా వెళతారు. ఈ సమయం ఆ దేశ ప్రజలకు చాలా ప్రత్యేకమైనది. అందమైన దృశ్యాలు నార్వే దేశంలో అందాలకు కొదవ లేదు. ఇక్కడి అందం ఎంతగా ఉంటుందంటే.. అర్ధరాత్రి బోటింగ్, ట్రెక్కింగ్ చేస్తూ ప్రజలు ఇక్కడ తిరుగుతారు. చాలా దూరం నుంచి వచ్చే పర్యాటకులు ప్రతి సంవత్సరం ప్రజలు నార్వేజియన్ నగరమైన ట్రోమ్సోకు ఉత్తర దీపాలను చూడటానికి వస్తారు. దీనిని అరోరా బోరియాలిస్ అని కూడా పిలుస్తారు. ఈ దీపాలను చూడటానికి ఉత్తమ సమయం నవంబర్ నుంచి ఫిబ్రవరి మధ్య ఉంటుంది. ఎందుకంటే ఈ సమయంలో రాత్రులు చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ సమయంలో సూర్యుడు అస్తమించడు. ఇక్కడ దాదాపు 24 గంటలూ సూర్యరశ్మిని ఆస్వాదించవచ్చు.



తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY

ఆదివారం 02 - 11 - 2025

# రవితేజ స్టామినాకు అసలు పరీక్ష



రేపు సాయంత్రం నుంచి మాస్ జాతర ప్రీమియర్లు ప్రారంభం కాబోతున్నాయి. రవితేజ సినిమా విడుదలవుతోందంటే ఓ రేంజ్ హడావిడి కనిపించాలి. కానీ ఇప్పటికైతే ఆ స్థాయి సౌండ్ సోషల్ మీడియాలో వినిపించడం లేదు. ఒక పక్క తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తున్న తుఫాను, ఇంకోవైపు బాహుబలి ది ఎపిక్ రీ రిలీజ్ హంగామా వెరసి మాస్ రాజా మూవీ మీద పెద్ద ప్రభావమే చూపిస్తున్నాయి. హైదరాబాద్ లో అడ్వాన్స్ బుకింగ్స్ బాగానే ఉన్నాయి కానీ మిగిలిన ప్రాంతాల్లో మాస్ జాతర హడావిడి ఆశించిన స్థాయిలో లేదు. ప్రమోషన్ల పరంగా టీమ్ చేసుకున్న ప్లానింగ్ మరీ గొప్ప ఫలితాలు ఇవ్వలేదన్నది వాస్తవం. ఒకరకంగా చెప్పాలంటే రవితేజ స్టామినాకి ఇది అగ్ని పరీక్షే. ఎందుకంటే చేసింది రెగ్యులర్ కమర్షియల్ ఎంటర్ టైనరే అయినా మాస్ జనాలు కన్విన్స్ అయ్యేలా కంటెంట్ ఉంటే ఈజీగా హిట్టు కొట్టొచ్చు. దానికి ధమాకానే మంచి ఉదాహరణ. ఆ సినిమాకు సంగీతం అందించిన భీమ్స్ ఇప్పుడీ మాస్ జాతరకు పని చేసినప్పటికీ ఆ స్థాయి వైరల్ సాంగ్స్ ఇవ్వలేకపోవడం మైనస్ గా నిలిచింది. ట్రైలర్ కొచ్చిన రెస్పాన్స్ కూడా జస్ట్ ఓకే అనిపించుకుంది తప్ప వావ్ కాదు. ప్రీ రిలీజ్ ఈవెంట్ లో స్వయంగా రవితేజనే గతంలో చిరాకు కలిగించాను, ఇది పక్కా హిట్టని హామీ ఇవ్వడం ఫ్యాన్స్ నమ్మకం పెరిగేలా చేసింది. ఇక అసలైన టైం వచ్చేసింది. రేపు సాయంత్రం ఆరు గంటల నుంచే మాస్ జాతర షోలు మొదలైపోతాయి. టాక్ చాలా కీలకం కానుంది. జస్ట్ యావరేజ్ అనిపించుకున్నా రికవరీ చేయడం రవితేజకు మంచి నీళ్లు తాగినంత ఈజీ. లేదూ హిట్టు అనిపించుకుంటే కనీసం రెండు వారాలు మంచి ర్యాంపేజ్ ఉంటుంది.

# 'తాండవం' బ్యాగ్రౌండ్ స్కోర్ కోసం సర్వేపల్లి సిస్టర్స్



నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న సినిమా 'అఖండ 2: తాండవం. ఈ సినిమా అఖండకు సీక్వెల్‌గా వస్తోంది.రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట సినిమాను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'అఖండ 2: తాండవం' ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. లేటెస్ట్‌గా వచ్చిన బ్లాస్టింగ్ రోర్ గ్లింప్స్ పాన్ ఇండియా వైడ్‌గా సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇక సినిమా బ్యాగ్రౌండ్ స్కోర్‌ని తమన్ సంస్కృత శ్లోకాలను అద్భుతంగా పఠించే నైపుణ్యం వున్న పండిట్ శ్రవణ్ మిశ్రా, పండిట్ అతుల్ మిశ్రా సోదరులతో రికార్డ్ చేశారు. కాగా ఇప్పుడు బ్యాగ్రౌండ్ స్కోర్ కోసం సర్వేపల్లి సిస్టర్స్ ని పరిచయం చేస్తున్నారు. సర్వేపల్లి సిస్టర్స్ 'అఖండ 2: తాండవం' కోసం తమ డివైన్ వోకల్స్ అందించారు. ఇప్పటికే వచ్చిన అఖండ బ్యాగ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులకు పూనకాలు తెప్పించగా అఖండ 2 బ్యాగ్రౌండ్ స్కోర్ పై అంచనాలు రెట్టింపవుతున్నాయి.

# ఏ.ఆర్ రెహమాన్ కన్సర్ట్‌లో పెద్ది అప్‌డేట్.. బుచ్చిబాబు పోస్ట్ వైరల్

మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ హీరోగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న గ్రామీణ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది'. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ప్రస్తుతం శ్రీలంకలో రొమాంటిక్ సాంగ్ షూటింగ్‌లో ఉంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్, గ్లింప్స్ అభిమానుల్లో భారీ అంచనాలను రేకెత్తించాయి. అయితే తాజాగా ఈ సినిమాకు సంబంధించి క్రేజీ అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు బుచ్చిబాబు సానా. ఆస్కార్ విజేత, సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్ నవంబర్ 8న హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో నిర్వహించే 'ది వండర్‌మెంట్ హైదరాబాద్' మ్యూజిక్ కాన్సర్ట్‌లో 'పెద్ది' సినిమా ఫస్ట్ సింగిల్ విడుదల కాబోతుందని వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ వార్తలకు బలం చేకూరుస్తూ.. దర్శకుడు బుచ్చిబాబు తాజాగా ఒక పోస్ట్ పెట్టాడు. ఈ పోస్ట్‌లో నవంబర్ 8న హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగబోయే రెహమాన్ కన్సర్ట్ కోసం ఆతృతగా ఎదురుచూస్తున్న. ఆరోజు పెద్ది కూడా అప్‌డేట్ ఉండబోతుంది.. అప్పటివరకు వెయిట్ చేయడంటూ బుచ్చి ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. దీంతో పెద్ది ఫస్ట్ సింగిల్ కన్ఫర్మ్ అని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, సీనియర్ నటుడు జగపతి బాబు, బాలీవుడ్ నటుడు దివ్యేందు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కానుంది. రామ్ చరణ్, జాన్వీ కపూర్ కాంబినేషన్, ఏఆర్ రెహమాన్ సంగీతంతో ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి.





# 64 ఏళ్ల హీరో సరసన 27 ఏళ్ల హీరోయిన్.. కట్ చేస్తే.. బాక్సాఫీస్ షేక్ చేసిన సినిమా..

ప్రస్తుతం సినీరంగుల ప్రపంచంలో స్టార్ హీరోస్ బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరిస్తున్నారు. ఆరు పదులు, ఏడు పదుల వయసులోనూ అటు సినిమాలు, ఇటు ఫిట్నెస్ విషయంలో కుర్ర హీరోలకు గట్టిపోటి ఇస్తున్నారు. అయితే మీకు తెలుసా.. ? సినియర్ హీరోలకు జతగా యంగ్ హీరోయిన్స్ జతకట్టిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యాయి. సినిమా పరిశ్రమలో హీరోహీరోయిన్స్ వయసు వ్యత్సాసం గురించి అప్పుడప్పుడు చర్చ జరుగుతుంది. కొన్నిసార్లు విమర్శలు సైతం వస్తుంటాయి. మరికొన్ని సందర్భాల్లో అదేచిత్రాలు బ్లాక్ బస్టర్ హిట్‌అవుతుంటాయి. ఇటీవల సికిందర్ సినిమాల సల్మాన్ ఖాన్ సరసన రష్మిక నటించడంపై ఏజే డిఫరెన్స్ అంటూ ట్రోల్స్ జరిగాయి. దీంతో విమర్శలపై గట్టిగానే స్పందించారు సల్మాన్. కానీ గతంలో 64 ఏళ్ల స్టార్ హీరో సరసన 27 ఏళ్ల హీరోయిన్ నటించిన సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఇంతకీ ఆ సినిమా పేరెంటీ.. ? నటీనటులు ఎవరో తెలుసుకుందామా. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న హీరోహీరోయిన్స్ ఎవరో కాదండి. సూపర్ స్టార్ రజినీకాంత్.. హీరోయిన్ సోనాక్షి సిన్హా. వీరిద్దరి కాంబోలో వచ్చిన సినిమా లింగా. డైరెక్టర్ కె. ఎస్ రవికుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమా 2014లో విడుదలై పాజిటివ్ రివ్యూస్ అందుకుంది. ఇందులో రజనీకాంత్ ద్విపాత్రాభినయం చేశారు. ఈ చిత్రంలో సోనాక్షి సిన్హా, అనుష్క శెట్టి ప్రధాన పాత్రలు పోషించారు. అయితే ఈ సినిమా సమయంలో రజినీ వయసు 64 సంవత్సరాలు.. కాగా.. సోనాక్షి వయసు కేవలం 27 సంవత్సరాలు కావడం గమనార్హం. అయినప్పటికీ వీరిద్దరి జోడి తెరపై ప్రేక్షకులను ఆకట్టుకుంది. అప్పట్లో ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం రజినీకాంత్ వయసు 74 సంవత్సరాలు. ఇప్పటికీ బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో అలరిస్తున్నారు. చివరగా కూలీ చిత్రంలో కనిపించారు. డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నాగార్జున, అమీర్ ఖాన్, ఉపేంద్ర, శ్రుతి హాసన్ కీలకపాత్రలు పోషించారు. రూ.350 కోట్లతో నిర్మించిన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ.500 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. నివేదికల ప్రకారం ఈ సినిమాకు రజినీ రూ.150 కోట్లు పారితోషికం తీసుకున్నారు. మరోవైపు ఇప్పుడు జైలర్ 2 చిత్రీకరణంలో బిజీగా ఉన్నారు. ఈ చిత్రానికి నెల్సన్ దర్శకత్వం వహిస్తున్నారు.

# ఇది మీ హృదయాలను దోచుకుంటుంది



ఇన్నాళ్లు తన కామెడీతో నవ్వించిన ప్రియదర్శి హీరోగా మారి పలు విభిన్న పాత్రల్లో నటిస్తున్నాడు. పలు సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించి మెప్పించిన ఆయన 'మల్లేశం' తో హీరోగా మారి 'బలగం'తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. గత కొద్ది కాలంగా హీరోగా రాణిస్తున్న ప్రియదర్శి వరుస హిట్లతో స్టార్ హీరోలకు పోటీగా నిలుస్తున్నాడు. ఇటీవల 'కోర్టు' చిత్రంతో హిట్ అందుకున్నాడు. ప్రస్తుతం ప్రియదర్శి 'ప్రేమంటే' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఇది 'థ్రిల్లూ ప్రాప్తిరస్తు' ట్యాగ్‌లైన్‌తో రాబోతుంది. ఇందులో ప్రియదర్శి సరసన ఆనంది హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని నవనీత్ శ్రీరామ్ తెరకెక్కిస్తుండగా.. శ్రీవెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై జాన్వీ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. లవ్, కామెడీ, థ్రిల్లింగ్ అంశాలతో రాబోతున్న ఈ సినిమాకు లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదలైన పోస్టర్స్ మంచి రెస్పాన్స్‌ను దక్కించుకోగా.. టీజర్ అప్డేట్ ఇచ్చారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమా టీజర్ నవంబర్ 2న రాబోతున్నట్లు ప్రకటన చేశారు చిత్రబృందం. "ఇది మీకు ప్రేమ, నవ్వులు థ్రిల్స్ కోసం సిద్ధంగా ఉండండి. ఇదిమీ హృదయాలను దోచుకుంటుంది" అని రాసుకొచ్చారు. అలాగే ప్రియదర్శి ఫ్లోర్ క్లీన్ చేస్తున్న మాప్ పట్టుకుని ఉండగా.. ఆనంది కిటికీలు తలుపులు క్లీన్ చేసే స్ప్రే పట్టుకుని కనిపించింది.

# ది గర్ల్‌ఫ్రెండ్ సినిమా నుండి లిరికల్ సాంగ్ రిలీజ్



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా నవంబర్ 7న హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు ఈ సినిమా నుంచి 'కురిసే వాన..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ పాటకు రాకేందు మౌళి సాహిత్యాన్ని అందించగా కపిల్ కపిలన్ పాడారు. హేషమ్ అబ్దుల్ వాహబ్ ఛాట్ బస్టర్ ట్యూన్ కంపోజ్ చేశారు. 'కురిసే వాన..' పాట ఎలా ఉందో చూస్తే ...'కురిసే వాన తడిపేయాలన్న భూమే ఏదో , సరదా పడుతూ పురి విప్పేస్తున్న నెమలే ఏదో, ఓ నీలి మేఘం, పెంచింది వేగం, ఆ జాబిలమ్మ చెంత చేరి వంతపాడి, కమ్మితే మైకం, లాయి లాయి లాయిలే..' అంటూ వినగానే ఆకట్టుకునేలా సాగుతుందీ పాట. మెమొరబుల్ లవ్ సాంగ్ గా 'కురిసే వాన..' లవర్స్ తో పాటు మ్యూజిక్ లవర్స్ కు గుర్తుండిపోనుంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332